



చందలూరు వర్క్‌షాప్‌లో అన్నదాతలతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

దేవాలయాలకు రూ.1.80 కోట్లు

మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): తీరప్రాంతంలో ప్రసిద్ధి చెందిన పురాతనమైన దేవాలయాల అభివృద్ధికి రూ.కోటి 80 లక్షలు మంజూరుచేయించినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. పెద్దపల్లిలోని శ్రీచెన్నకేశవస్వామి దేవాలయానికి రూ.33.33 లక్షలు, కావూరు అంకమ్మ దేవరమ్మ ఆలయానికి రూ.20 లక్షలు, ఇసుకపల్లిలోని శ్రీభ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయానికి రూ.26.67 లక్షలు, పిట్టలవానిపాలెంలోని శ్రీ కనకపుట్టలమ్మ దేవాలయానికి రూ.33.33 లక్షలు, నగరంలో పాకాలమ్మ దేవాలయానికి రూ.40 లక్షలు, నగరం మండలం సిరిపూడిలోని శ్రీసిరిపూడిఅమ్మవారి దేవాలయానికి రూ.26.67 లక్షలను దేవదాయశాఖ నుంచి మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ నిధులతో త్వరలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు.

ఆర్థిక విప్లవం దిశగా దివ్యాంగులు

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగులు స్వయం సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక విప్లవం దిశగా ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. చినగంజాం పంచాయతీ పూలవారిపాలెం గ్రామంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో బుధవారం జరిగిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. స్వయం సహాయక సమూహాల తరహాలో దివ్యాంగుల కు ప్రత్యేక మద్దతు, రుణాలు, శిక్షణ, ఉపాధి అవకాశాలను మరింత విస్తృతంగా అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను గ్రామస్థాయిలో పరిష్కరిం చేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. మండల పరిధి లోని 350 మందికి చేతికర్రలు, నడుం బెల్ట్‌లు, వీల్‌ఛైర్లు, మెడ, మోకాలు బెల్టు లు, రైల్వే పాసులు, స్వయం ఉపాధి కోసం 10 మందికి రూ.20 లక్షల రుణాలను పంపిణీ చేశారు. దివ్యాంగ మండల సమాఖ్య నిర్వహణ ఖర్చుల నిమిత్తం 75,555 నగదుని పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు తండ్రి వెంకటరావు ఎమ్మెల్యే ద్వారా దివ్యాంగ మండల సమఖ్యా అధ్యక్షురాలు మార్పు విశాంత్రమ్మకు అందజేశారు. దివ్యాంగుల సాల్ట్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ లవన్న, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్,



మహిళకు మెడ పట్టిని అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ఏపీఎం గద్దె పెదసుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకటరావు, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీవో ధనలక్ష్మి, సంతరావూరు పీఏసీఎస్ చైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి, టీడీపీ నాయకులు అజాద్, కొండ్రగుంట శ్రీహరిబాబు, ఆసోది సుబ్బారెడ్డి, జె.సంధ్యారాణి పాల్గొన్నారు.

సాగుతో.. ఆదాయం, ఆరోగ్యం

- లాభసాటి సాగుకు పంచసూత్ర ప్రణాళిక
- ఉత్సాహంగా రైతన్నా-మీకోసం చర్చా వేదికలు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సాగుతో.. రైతులకు ఆదాయం, ప్రజలకు ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం రైతన్నా-మీకోసం కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ కార్యక్రమం కొనసాగింపులో భాగంగా బుధవారం జిల్లావ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో చర్చా వేదికలను నిర్వహించింది. రైతులు ఉత్సాహంగా హాజరై సమస్యలను తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం వైపునకు ప్రతి రైతు మరలి, ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు ఎరువుల వినియోగం తగ్గించాలని, సంప్రదాయ ఎరువులతో పెట్టుబడి తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు పంచ సూత్రాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మార్కెట్‌లో డిమండ్ ఉన్న ఉద్యాన పంటలు సాగు చేస్తే మంచి ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు.. కూరగాయలు, ఆకుకూరలను చర్చా వేదికల వద్ద స్టాల్స్ ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం సూచించే విధంగా నవ ధాన్యాల చక్రాలను ప్రదర్శించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జె.పంగులూరు మండలం చందలూరులో జరిగిన వర్క్‌షాప్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో అధికలాభాలు పొందవచ్చని అన్నదాతలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 326 రైతు సేవా కేంద్రాల్లో సేద్యంపై వర్క్‌షాప్ నిర్వహించారు. పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండల పరిధిలో జరిగిన వర్క్‌షాప్‌లో అన్నదాతలతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. చీరాల నియోజకవర్గం పాపాయపాలెంలో ఎమ్మెల్యే కొండయ్య పాల్గొనగా, బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని వర్క్‌షాప్‌ను నిర్వహించారు



చినగంజాం మండలంలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి



చీరాల: పాపాయపాలెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

స్క్రబ్ టైఫస్.. కలకలం



- పల్నాడు జిల్లాలో ఇద్దరు మృతి
- జీజీహెచ్‌లో చికిత్సతో కోలుకున్న మరొకరు
- పొలం పనుల్లో జాగ్రత్తగా ఉండాలన్న వైద్యాధికారులు
- బ్యాక్టీరియా గుర్తింపునకు గుంటూరు జీజీహెచ్‌లో ప్రయోగశాల
- దద్దులు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులే వ్యాధి లక్షణాలు

నరసరావుపేట, ముప్పాళ్ల, రాజుపాలెం, గుంటూరు మెడికల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వివిధ జిల్లాలో వెలుగుచూసిన స్క్రబ్ టైఫస్ కేసులు పల్నాడులోనూ కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పటికే ఇద్దరు మృతిచెందగా, మరొకరు చికిత్సతో కోలుకున్నారు. స్క్రబ్ టైఫస్‌తో గ్రామీణులు వణికిపోతున్నారు. ప్రస్తుతం పల్నాడుతోపాటు బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ముమ్మరంగా పొలం పనులు జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో స్క్రబ్ టైఫస్ జ్వరాలు వెలుగుచూస్తున్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య ఆరోగ్యశాఖ సూచిస్తోంది. ప్రధానంగా పొలం పనుల్లో ఉన్న సమయంలో కుట్టే పురుగుతో స్క్రబ్ టైఫస్ వ్యాధి వ్యాపిస్తున్నట్లు అర్థమవుతోంది. కాగా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో ముప్పాళ్ల మండలం రుద్రవరం గ్రామానికి చెందిన మోరబోయిన జ్యోతి (20), రాజుపాలేనికి చెందిన యాకసిరి నాగమ్మ(62) టైఫస్ లక్షణాలతో మృతి చెందగా, రాజుపాలెం మండలం కొత్తూరుకు చెందిన సాలమ్మ అనే మహిళ గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొంది కోలుకున్నారు. ఆయా ఘటనలు బుధవారం వెలుగుచూశాయి. దీంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. కాగా వైద్య శాఖ ఆయా గ్రామాల్లో (మిగతా 8వ పేజీలో)



రాజుపాలెం: కొత్తూరు గ్రామంలో సాలెమ్మతో మాట్లాడుతున్న వైద్యులు రవితేజా నాయక్, పాల్ రవి, సిబ్బంది

వ్యాధి లక్షణాలు ఇలా..

స్క్రబ్ టైఫస్.. జంతువుల నుంచి మనుషులకు సోకే జూనోటిక్ వ్యాధి. ఓరియన్షియా సుసుగముషి అనే పేడ పురుగు బ్యాక్టీరియా వల్ల స్క్రబ్ టైఫస్ జ్వరం సోకుతుంది. జ్వరబాధితుల్లో శరీరంపై ఒకే ఒక నల్లని మచ్చ ఏర్పడుతుంది. దీని వల్ల వ్యాధిని సులువుగా గుర్తించవచ్చు. ఈ పురుగు కుడితే రోగుల్లో శరీరంపై దద్దులు, జ్వరం, తలనొప్పి, వణుకు, కండరాల నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో గుర్తించక పోతే శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. లక్షణాలు కనబడిన వెంటనే ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధిపై ఆందోళన అవసరం లేదని, శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, ఇంటి బయట నిద్రించకుండా ఉండాలని వైద్యులు తెలిపారు. పొలం పనులు చేసేవారు చేతులకు గ్లౌజులు, కాళ్లకు రబ్బరు బూట్లు ధరించాలని, ఇంటి చుట్టుపక్కల పొదలు, ఎలుకలు నివారించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.



నారాకోడూరు పాఠశాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ

రేపు నారాకోడూరులో మెగా పీటీఎం 3.0

చేబ్రోలు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 5న శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం 3.0)లో భాగంగా నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను బుధవారం తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా మండల అధికారులతో కలసి సందర్శించారు. పాఠశాల లో జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ పాల్గొంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో సభా వేదిక, విద్యార్థులు, తల్లిదండ్రులు కూర్చునే ప్రాంగణం, వాహనాల పార్కింగ్, అతిథుల రాకపోకల మార్గాలు, గ్రౌండ్‌లో శానిటేషన్, తాగునీటి సదుపాయం వంటి అంశాలను సబ్‌కలెక్టర్ పరిశీలించారు. ఉప ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమంలో.. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆమె అధికారులకు సూచించారు. రాష్ట్ర నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని నారాకోడూరులో ఒక ఆదర్శంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాయల సుబ్బారావు, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీవో ఊహారాణి, ఈవోపీఆర్డీ రవిశంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మన్ గోపినాథ్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

రెండో విడత భూ సమీకరణకు శ్రీకారం

- రేపటి నుంచే గ్రామాల్లో ఎల్‌పీ యూనిట్లు
- గుంటూరు, పల్నాడు కలెక్టర్లతో మంత్రి నారాయణ భేటీ
- సమావేశానికి హాజరైన తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు

గుంటూరు, తుళ్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): అమరావతి రాజధానిలో రెండో విడత భూసమీకరణ ప్రక్రియకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే భూసమీకరణ ఉత్తర్వులు వెలువడగా బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో మంత్రి నారాయణ విధివిధానాలపై గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. తాడికొండ, పెదకూరపాడు ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, భాష్యం ప్రవీణ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. గత శనివారమే ల్యాండ్ పూలింగ్ యూనిట్లకు డిప్యూటీ కలెక్టర్ల నియామకం జరిగిన ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో వెంటనే కార్యాలయాలు ఏర్పాటు చేసి శుక్రవారం నుంచే భూ సమీకరణ ప్రక్రియ ప్రారంభం కావాలని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు.

బ్లూ, గ్రీన్ రాజధానిగా అమరావతి

ఏడీసీ అధికారుల సమీక్షలో మంత్రి నారాయణ

'అమ్యూజ్‌మెంట్ పార్కులు, ఎకో రిసార్టులు, మ్యూజికల్ ఫౌంటెయిన్స్ స్నో వరల్డ్‌లతో బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో ప్రతిఒక్కరిని ఆకట్టుకునేలా రాజధాని అమరావతిలో ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో పచ్చదనం అభివృద్ధిపై బుధవారం ఆయన రాయపూడిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఏడీసీ) అధికారులతో (మిగతా 8వ పేజీలో)

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14ఎ, శ్రీ టవర్స్, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై, తేది : 9-11-2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన **జోనల్ ఆఫీస్ చిరునామా :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. **మరియు బ్రాంచి ఆఫీస్ రేపల్లె** వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1) కొక్కిలిగడ్డ లక్ష్మి,** భర్త : కృష్ణంరాజు, హిందూ, వయస్సు : 39 సం॥లు, బిజినెస్, ఆర్/ఓ. డోర్ నెం. 3-170/బి, మొల్లగుంట గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా. **2) కొక్కిలిగడ్డ కృష్ణంరాజు,** తండ్రి : వీర రాఘవయ్య, హిందూ, వయస్సు : 42 సం॥లు, బిజినెస్, డోర్ నెం. 3-170/బి, మొల్లగుంట గ్రామం, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా. **3) నగిడి ఏసు,** తండ్రి : సోమయ్య, హిందూ, సాగు, వయస్సు : 53 సం॥లు, ఆర్/ఓ. డోర్ నెం. 12-121/ఏ, ముంద్రేడుపాలెం, కొత్తపాలెం పోస్టు, నిజాంపట్నం మండలం, బాపట్ల జిల్లా.	31-12-2020 / Rs. 6,00,000/-	15-11-2025 / రూ. 20,62,582/- (అక్షరాలా ఇరవై లక్షల అరవై రెండు వేల ఐదు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **RPLL1TF1812300002**		
	షెడ్యూల్ ఆస్తులకు యజమాని శ్రీ కొక్కిలిగడ్డ లక్ష్మి, డాక్యుమెంట్ నెం. 4863/2017, రేపల్లె ఎస్.ఆర్.ఓ. : పూర్వపు గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, మొల్లగుంట గ్రామం పంచాయితీ ఏరియా, గ్రామ డి.నెం. 109/3 వద్ద ఎకరా 0.64 సెంట్లు అందలి 220 చ॥గ॥లు లేదా 184.8 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము దాని ప్రక్కన గల డోర్ నెం. 3-170, మొల్లగుంట. **హద్దులు : తూర్పు :** కొక్కిలిగడ్డ సోమయ్య గారి స్థలము, **దక్షిణం :** కొక్కిలిగడ్డ ఏడుకొండలు గారి స్థలము, **పడమర :** 4 1/2 లింకుల వెడల్పు పాసేజ్, **ఉత్తరం :** జాయింట్ పాసేజ్. పై సరిహద్దుల మధ్య 220 చ॥గ॥లు లేదా 184.8 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 4863/2017, రేపల్లె ఎస్.ఆర్.ఓ)		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది : 15-11-2025, ప్రదేశం : రేపల్లె — **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14ఎ, శ్రీ టవర్స్, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై, తేది : 9-11-2022, సి.పి.నెం. 69-76/2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన **జోనల్ ఆఫీస్ చిరునామా :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. **మరియు బ్రాంచి ఆఫీస్ రేపల్లె** వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1) నరసింహ కొల్లు,** తండ్రి : ఆదిశేషారావు, వయస్సు : 30 సం॥లు, ఓ.సి.సి.: శ్రీ సత్య ఆక్వా సీడ్స్, ఆర్/ఓ. డోర్ నెం. 10-13-191, మెలికవారి వీధి, యేటి కాలని, రేపల్లె, గుంటూరు జిల్లా - 522265. **2) కొల్లు కృష్ణవేణి,** భర్త : ఆదిశేషారావు, వయస్సు : 63 సం॥లు, ఆర్/ఓ. డోర్ నెం. 1, నాచుగుంట, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా - 521120. **3) ఓ. రవి కుమార్,** తండ్రి : శ్రీ రాములు, వయస్సు : 30 సం॥లు, ఆర్/ఓ. డి.నెం. 12-7, తాళ్ళతిప్ప, కొత్తపాలెం (పి), దిండి, గుంటూరు జిల్లా - 522262. ఓ.సి.సి: పోలీస్ కానిస్టేబుల్ 5218, గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి. గుంటూరు అర్బన్.	31-03-2019 / Rs. 13,00,000/-	18-11-2025 / రూ. 40,62,475/- (అక్షరాలా నలభై లక్షల అరవై రెండు వేల నాలుగు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **RPLL1TF1807200001**		
	షెడ్యూల్ ఆస్తులకు యజమాని శ్రీమతి కొల్లు కృష్ణవేణి గారికి చెందినది : గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ జిల్లా, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్, రేపల్లె మున్సిపల్ 12వ వార్డు, 18 వ బ్లాక్, సమీప డోర్ నెం. 12-18-89/4, రేపల్లె గ్రామం, ఎఫ్.ఎల్.ఆర్. నెం. 576/2017లో తహసీల్దార్ సర్టిఫికేట్ ప్రకారం, రేపల్లె గ్రామంలోని సర్వే నెం. 276/1 లో ఎకరా 0.95 సెంట్లు అందలి 0.65 సెంట్లు అందలి 320.85 చ॥గ॥లు లేదా 269.51 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** పుచ్చకాయల సుబ్రహ్మణ్యం తదితరుల స్థలము - 27.8 అ॥, **దక్షిణం :** పండరాజు శివ నాగేశ్వరరావు గారి స్థలము - 103.6 అ॥, **పడమర :** నల్లమోలు సాంబశివరావు తదితరుల స్థలము - 28 అ॥, **ఉత్తరం :** సేరు మౌనిక గారి స్థలము - 103.4 అ॥. పై సరిహద్దుల మధ్య 320.85 చ॥గ॥లు లేదా 269.51 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. దక్షిణం నుండి ఉత్తరం వైపునకు వెళ్ళే ఆస్తి యొక్క తూర్పు వైపున ఉన్న నడవ ద్వారా ప్రవేశించడానికి మరియు వెళ్ళడానికి హక్కుతో ఉత్తరం వైపున 16 అ॥ వెడల్పు గల రహదారిని చేరుకోవడానికి మరియు అక్కడి నుండి 20 అ॥ వెడల్పు గల రహదారిని 16 అ॥లు ఉత్తరం వైపున ఉన్న మున్సిపల్ రహదారిని చేరుకోవడానికి మాత్రమే అనుమతి (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 2223/2017, రేపల్లె ఎస్.ఆర్.ఓ.)		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది : 18-11-2025, ప్రదేశం : రేపల్లె — **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14ఎ, శ్రీ టవర్స్, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి, చెన్నై, తేది : 9-11-2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన **జోనల్ ఆఫీస్ చిరునామా :** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. **మరియు బ్రాంచి ఆఫీస్ రేపల్లె** వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	**1) జొన్నా నాగయ్య,** తండ్రి : వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు : 29 సం॥లు, బిజినెస్, ఆర్/ఓ. డోర్ నెం. 103, చెన్నుపల్లివారి పాలెం, చోడాయపాలెం పోస్ట్, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా. **2) ఉప్పు నాగలక్ష్మి త్రివేణి,** తండ్రి : ఉప్పు వెంకట సుబ్బారావు, హిందూ, వయస్సు : 37 సం॥లు, గృహిణి, ఆర్/ఓ. పెదలంక, కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా. **3) జొన్నా వెంకటేశ్వరరావు,** తండ్రి : నాగ పున్నయ్య, హిందూ, వయస్సు : 57 సం॥లు, ఆర్/ఓ. డోర్ నెం. 103, చెన్నుపల్లివారి పాలెం, చోడాయపాలెం పోస్ట్, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా. **4) జొన్నా రాజేష్,** తండ్రి : నాగమల్లేశ్వరరావు, హిందూ, వయస్సు : 33 సం॥లు, ఆర్/ఓ. డోర్ నెం. 36, జొన్నవారిపాలెం, చోడాయపాలెం పోస్ట్, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా.	31-03-2021 / Rs. 9,00,000/-	18-11-2025 / రూ. 26,97,389/- (అక్షరాలా ఇరవై ఆరు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **RPLL1 TF 2003140002**		
	షెడ్యూల్ ఆస్తులకు యజమాని శ్రీ జొన్నా వెంకటేశ్వరరావు, డాక్యుమెంట్ నెం. 4710/2019, రేపల్లె ఎస్.ఆర్.ఓ. : పూర్వపు గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా, రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్, రేపల్లె మండలం, చెన్నుపల్లివారిపాలెం గ్రామ పంచాయితీ ఏరియా, డోర్ నెం. 2-113, చెన్నుపల్లివారిపాలెం గ్రామం డి.నెం. 603/2 వద్ద ఎకరా 1.41 సెంట్లు అందలి ఎకరా 0.07 1/2 సెంట్లు లేదా 363 చ॥గ॥లు లేదా 304.92 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఆర్‌సిసి డాబా. **హద్దులు : తూర్పు :** జొన్నా కామేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** గోపిశెట్టి వరప్రసాదరావు గారి ఆస్తి, **పడమర :** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** 4 గజాల వెడల్పు రోడ్డు. పై సరిహద్దుల మధ్య ఎకరా 0.07 1/2 సెంట్లు లేదా 363 చ॥గ॥లు లేదా 304.92 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి ఆర్‌సిసి డాబా దానికి చెందిన డోర్ నెం. 2-113 మరియు అసెస్ట్ నెం. 233 మాత్రమే. (ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 4710/2019, రేపల్లె ఎస్.ఆర్.ఓ)		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

తేది : 18-11-2025, ప్రదేశం : రేపల్లె — **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

బాలికను దత్తత తీసుకున్న అమెరికా దంపతులు

● ధ్రువపత్రం అందజేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా


దత్తత తీసుకుంటున్న అమెరికన్ దంపతులు

నరసరావుపేట, డిసెం బరు 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న బాలికను అమెరికాకు చెం దిన దంపతులు దత్తత తీసుకున్నారు. తల్లిదండ్రు లు వదిలి వేసిన అమర ప్రగతి(2) అను బాలికను అమెరికా దంపతు లకు దత్తత ఇస్తూ కలెక్టర్ కృతిక శుక్లా బుధవారం ధ్రువపత్రం అందజేశారు. దంపతుల ఆర్థిక స్థితి, దత్తత అవసరం తదితర అంశాలను పరిశీలించారు. బాలికకు 21 ఏళ్లు వచ్చే వరకూ సంరక్షణను పర్యవేక్షిస్తామని, మొదటి సంవత్సరం ప్రతి వారం బాలిక పెంపకంపై సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మూడేళ్ల పాటు నెలకోసారి, ఆ తర్వాత ఏడాదికోసారి సమీక్ష చేస్తామన్నారు. సురక్షితమైన దత్తత కోసం ఐసీడీఎస్‌ను సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సాధికారత అధికారి ఎం.ఉమాదేవి, దత్తత మేనేజర్ ఎం.కుమారి, డీసీపీవో శౌరి రాజు, మిషన్ వాత్సల్య కో-ఆర్డినేటర్ సంతోష్‌కుమారి, ఈవో ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఇక రెండు నెలలకోసారి డీఆర్‌సీ మీటింగ్

● కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వం

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఇప్పటి వరకు మూడు, నాలుగు నెలలకు ఒకసారి జరుగుతోన్న జిల్లా సమీక్ష మండలి సమావేశం ఇక నుంచి రెండు నెలలకు ఒకసారి జరుగుతుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశం తేదీని కొన్ని రోజులు ముందుగానే ఖరారు చేసి డీఆర్‌సీకి నామినేట్ అయిన సభ్యులంతా హాజరయ్యేలా ఆహ్వానించాలని సూచించింది. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి పురోగతిలోకి తీసుకురావడానికే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొంది. దీంతో ఏడాదిలో ఆరు సార్లు ఇకపై డీఆర్‌సీ మీటింగ్‌లు జరగనున్నాయి. దీని వల్ల పెండింగ్ సమస్యలపై చర్చించి పరిష్కారానికి ఆస్కారం ఏర్పడుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులు అంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఉన్నప్పుడు డీఆర్‌సీ మీటింగ్‌కు ఎంతో ప్రాధాన్యం ఉండేది. ఈ సమావేశానికి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తప్పక హాజరయ్యేవారు. ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై డీఆర్‌సీలో తీర్మానం చేసి పంపించేవారు. అలాంటి తీర్మానాలకు ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపేది. ఎప్పుడైతే జిల్లాల విభజన జరిగిందో అప్పటి నుంచి డీఆర్‌సీ ప్రతిష్ఠ మసకబారడం ప్రారంభించింది. మూడు, నాలుగు నెలలకు ఒకసారి మొక్కుబడి తంతుగా మారింది. ఈ నేపథ్యంలో మళ్లీ జవసత్వాలు తీసుకొచ్చేందుకు రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

రాత్రిళ్లు ఎఫ్ఆర్ఎస్ నమోదంటే కష్టం

గుంటూరు సిటీ, డిసెంబర్ 3(ఆంధ్రజ్యోతి): రాత్రి వేళల్లో ఎఫ్ఆర్ఎస్ (ఫేస్ రికగ్నిజేషన్ సిస్టం) నమోదులో ఎదురవుతున్న ఇబ్బందులను ఏపీ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. బుధవారం కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం గుం టూరులో విలేకరులతో అసోసియే షన్ కార్యదర్శి సందీప్‌కుమార్ మాట్లాడుతూ రాత్రిళ్లు ఎఫ్ఆర్ఎస్ వేయాలన్న నిబంధనను వెంటనే రద్దు చేయాలని హెల్త్ కార్యదర్శిని కోరామన్నారు. కార్యదర్శిని కలిసిన వారిలో అసోసియే షన్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు నీలిమ, నవీన్ తదితరులు ఉన్నారు.


సౌరబ్ గౌర్‌కు వినతిపత్రం అందజేత

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.70 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	140. 149. 160
చికెన్ విత్ స్కిన్(కిలో)	268.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	278.00



ఉద్యోగావకాశాలు

➡ తెనాలి చెంచుపేట, శ్రీ వెంకటేశ్వర HP గ్యాస్ ఏజెన్సీ నందు కంప్యూటర్ వచ్చిన లేడీస్టాఫ్ ఆఫీస్‌లో, మెకానిక్ వెంటనే కావలెను. సెల్ : 7032908705.
AJG-249474

➡ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938.
AJG-239733

➡ వంట మాస్టర్లు భార్య భర్తలు వెంటనే కావలెను. వసతి + సౌకర్యం కలదు. వరంగల్ సిటీలోని ప్రైవేట్ మెడికల్ కాలేజీలో వంట చేయుటకు. సం॥ప్ర॥ 9390809999, 9849235255.
AJW-6665

పోయినవి

➡ మెట్టు చంద్రకళ W/o. చెన్నకేశవరెడ్డి, పాలపాడు గ్రామం, నరసరావుపేట (మం), పల్నాడు జిల్లా అను నాకు చెందిన ఒరిజినల్ దస్తావేజు నెం: 3068/1990 మరియు 3142/1992 రెండు దస్తావేజులు పాలపాడు నుండి నరసరావుపేటకు ఆటోలో వచ్చుచుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికినచో పై అడ్రస్సుకు గాని Ph : 81067 84062 కి తెలుపగలరు.
AJG-249387

CHANGE OF NAME

➡ I, GURJEET KAUR is wife of No: JC-502295H, SUB, BAHADAR SINGH presently residing at Vill - Hindupur, PO-Sirhind, PS, Tehsil & Dist - Fatehgarh Sahib, State - Punjab, PIN 140406. Changing my name from GURJIT KAUR to GURJEET KAUR vide affidavit dated 03/12/2025 before Notary, Guntur, A.P.
AJG-02674828

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

రూ. 35.71 కోట్ల సర్‌చార్జీ విడుదలకు కృషి

● జడ్పీ చైర్‌పర్సన్‌కు రెవెన్యూ మంత్రి హామీ


మంత్రి అనగానితో సంభాషణలో జడ్పీ చైర్‌పర్సన్

గుంటూరు సిటీ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా పరిషత్‌కు రిజిస్ట్రేషన్ సర్ చార్జీ రూ.35.71 కోట్ల బకాయి వెంటనే విడుదల చేసేందుకు కృషి చేస్తానని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాకు హామీ ఇచ్చారు. జడ్పీకి రిజిస్ట్రేషన్ సర్ చార్జీల బకాయి విడుదల చేయాలని చైర్‌పర్సన్ బుధవారం రెవెన్యూ మంత్రిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఆర్థిక పరిస్థితులను మంత్రికి వివరించారు. ఉమ్మడి జడ్పీకి రిజిస్ట్రేషన్ సర్ చార్జీలు 2022 నుంచి రాలేదని వివరించారు. గుంటూరు జిల్లాకు రూ.22.34 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.2.18 కోట్లు, పల్నాడు జిల్లాకు రూ.11.19 కోట్లు రావాల్సి ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి అనగాని ఆర్థిక శాఖ మంత్రితో మాట్లాడి విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌ను శాలువాతో మంత్రి సత్కరించారు.

పునీత శౌరి బోధనలు ఆచరణీయం

● బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

● వైభవంగా పునీతశౌరి తిరునాళ్ల



భక్తులకు సందేశమిస్తున్న బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య

వట్టిచెరుకూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మానవాళి మనుగడ కోసం నిత్యం పరితపిస్తూ అశువులు బాసిన మహోన్నత వ్యక్తి పునీత శౌరివారి జీవితమని గుంటూరు పీఠాధి పతి బిషప్ చిన్నాబత్తిని భాగ్య య్య కొనియాడా రు. గుంటూ రులోని వట్టిచెరుకూరు మండ లం మేజరు పంచాయతీ ముట్లూరు గ్రామంలో కుల, మతా లకు అతీతంగా ఆరాధి స్తూ పూజలం దుకొనే పునీత శౌరి వారి తిరునాళ్ల మహో త్సవం బుధవారం మహో త్సవ సమష్టి దివ్య బలి పూజా కార్యక్రమానికి బిషప్ చిన్నాబత్తిని భాగ్యయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో తరలి వచ్చిన వందలాది భక్తులను ఉద్దేశించి సందేశమిచ్చారు. పునీత శౌరి వారు మహోన్నత మైన మహనీయులని, ఆయన బోధనలు ఆచరణీయమని కొనియాడారు. ఏసుప్రభు ఆదేశానుసారం ప్రపంచ మానవాళి మనుగడ కోసం నిత్యం తపిస్తూ.. చైతన్యవంతం చేయడంలో సఫలీకృతమయ్యారన్నారు. ప్రతి ఒక్కరూ రాగద్వేషాలు, కుల, మతాలు, కక్షలు, కార్పణ్యాలు వీడి శాంతి మార్గంలో నడిపించేందుకు ఆయన పడిన అష్టకష్టాలను గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో భక్తులను ఉద్దేశించి సమష్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ సందేశమిచ్చారు. రాత్రికి భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు, కుటుంబ సభ్యులతో కలసి కొవ్వొత్తులతో ప్రదక్షణలు నిర్వహించారు. తిరునాళ్ళలో ప్రధాన ఘట్టమైన తేరు ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవాలయ ప్రాంగణంలోని హృదయ మందిరం వద్ద.. గ్రామానికి చెందిన కొచ్చర్ల జ్యోతిరాజు గుంటూరులో స్టెమ్స్ స్కూల్ కరస్పాండెంట్‌గా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ వేడకల నేపథ్యంలో ఆయన తల్లిదండ్రులు కొచ్చర్ల శౌరయ్య, అంతోనమ్మల జ్ఞాపకార్థం పునీత శౌరివారి 40 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందు కు నిర్ణయించారు. నిర్మాణ ప్రదేశంలో పలువురు ఫాదర్ల సమక్షంలో జ్యోతిరాజు కుటుం బ సభ్యుల సమక్షంలో బిషప్ భాగ్యయ్య ప్రత్యేక ప్రార్థనలు చేసి, భూమి పూజ చేశారు. తిరు నాళ్ళ సందర్భంగా అవాం ఛనీయ ఘటనలు జరగకుం డా డీఎస్పీ భానోదయ పర్య వేక్షణలో సీఐ రమా నాయక్ బందోబస్తు నిర్వహించారు.

పొగాకు రైతులను ఆదుకోండి

● పార్లమెంట్‌లో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



నరసరావుపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పొగాకు రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని, వేలం కేంద్రాల్లో విక్రయించేందుకు తీసు కొస్తున్న పొగాకు లాట్లను తిరస్క రిస్తున్నారని దీంతో ధర పతనం అవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని బుధవారం పార్లమెంట్ సమావే శంలో నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు బాధిత రైతులు గోడు వినిపించారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం పొగాకు రైతుల దయనీ స్థితిని వివరించారు. ఏపీ ప్రభుత్వం రూ.278 కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకుందని, సీఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థన మేరకు, పొగాకు బోర్డు ద్వారా కేంద్రం వెంటనే ఆర్థిక సాయం అందించాలని కోరారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఐటీసీ నిర్లక్ష్యంపై ఎంపీ ధ్వజమెత్తారు. దేశంలో అతిపెద్ద టొబాకో కంపెనీ గా ఉన్న ఐటీసీ 2025 -26 సంవత్సరం రెండో త్రైమాసికంలోనే రూ.5,187 కోట్ల లాభాలు ఆర్జిం చిందని గుర్తుచేశారు. అయితే పల్నాడు, గుంటూరు ప్రాంతాల్లో పొగాకు సాగుపై ఆధారపడి ఉన్న రైతుల సంక్షేమం, పంట వైవిధ్యీ కరణ, వ్యవసాయ స్థిరీకరణ వంటి అంశాల్లో సీఎస్ఆర్ నిధులు వినియోగించడంలో ఐటీసీ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని లోక్‌సభలో ఎండగట్టారు. రైతులు లాభాల మూలస్తంభమైతే కంపెనీలు సమాజ బాధ్యతలను నిర్వర్తించాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. పల్నాడు ప్రాం తాల్లో రైతులకు ప్రత్యేక రక్షణ చర్యలు అవసరమని కోరారు. రైతుల వద్ద ఉన్న పొగాకు నిల్వలను కొనుగోలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఏఎన్‌యూ యువజనోత్సవాలు వాయిదా

ఏఎన్‌యూ, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 6 నుంచి 8 వరకు జరగాల్సిన అంతర కళాశాలల యువజనోత్స వంను వాయిదా వేసినట్లు యువజనోత్సవం సమన్వయకర్త ఆచార్య ఎస్.మురళీమోహన్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న అంబేడ్కర్ వర్ధంతి కారణంగా యువజనోత్సవం మారిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 8న ప్రారంభమై 10వ తేదీ ముగుస్తుందని ఆయన చెప్పారు. అంబేడ్కర్ వర్ధంతి రోజు.. యువజ నోత్సవం నిర్వహణ సమంజసం కాదంటూ పలువురు పరిశోధకులు, విద్యార్థులు సునీల్ మామిడి, సీహెచ్.రవికుమార్, సతీష్ బురదగుంట, బి.ప్రిన్స్ తదితరులు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహా చలానికి వినతిపత్రం అందజేశారు. యువజనో త్సవం నిర్వహించే రోజునే.. అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎవరూ ఉండరన్నా రు. కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరారు.

పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలి

● ఎస్పీ బి.ఉమామహేశ్వర్



బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఎస్పీ పోలీసు అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పాతనేరస్తులు, రౌడీషీటర్‌లు, చెడు నడత కలిగిన వ్యక్తులు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలుగేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని పోలీసు స్టేషన్‌ల పరిధిలో రౌడీ షీటర్‌లు ఎంతమంది ఉన్నారు, వారు ఏ నేరాలకు పాల్పడటంతో రౌడీషీటర్‌లు తెరవబడ్డాయి. వారిలో ఎంతమంది సత్ప్రవర్తనతో ఉన్నారు. తదితర అనే విషయాలపై ఎస్పీ ఆరా తీశారు. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం కలిగించి ప్రజలకు మెరుగైన సేవలందించడమే పోలీసుశాఖ ముఖ్యకర్తవ్యమని ఎస్పీ చెప్పారు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు చర్యలలో భాగంగా వారిని బైండోవర్ చేయాలన్నారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినట్లైతే షోకాజ్ నోటీసులు జారీచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత పదేళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకు జరిగిన నేరాలలో నిందితులుగా ఉన్న వ్యక్తులు మళ్లీ నేర కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉంటే వారిని గుర్తించి అవసరమైతే రౌడీషీట్ తెరవాలన్నారు. వేరే జిల్లాకు వెళ్లే రౌడీషీటర్‌ల సమాచారం సంబంధిత ఎస్‌హెచ్‌వోలకు తెలియజేయాలన్నారు. పల్లె నిద్ర, గ్రామ సందర్శన కార్యక్రమాలను సమర్థంగా నిర్వహిచాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండి మోయిన్, రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్‌బీ డీసీఆర్‌బీ సీఐలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

● మరో విద్యార్థికి గాయాలు


కొండా వెంకట హిమేష్ రెడ్డి(19)

పెదకాకాని, డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం చెందిన ఘటన బుధవారం వెలుగు చూసింది. పెదకాకాని పోలీసుల కథనం ప్రకారం.. కొల్లిపర మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన కొండ వెంకట హిమష్‌రెడ్డి అనే విద్యార్థి కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. అతనికి వీవీఐటీ యూనివర్సిటీలో చదివే లోకేశ్ అనే విద్యార్థి స్నేహితుడయ్యాడు. ఈ క్రమంలో బుధవారం లోకేశ్ పుట్టిన రోజు కావడంతో.. అతనికి శుభాకాంక్షలె చెప్పేందుకు హిమేష్‌రెడ్డి ప్రత్యేక ఫ్లెక్సీలు తయారు చేసుకొని మరో స్నేహితుడు చెర్రీని తీసుకొని నంబూరు సమీపంలోని వీవీఐటీ వర్సిటీ వద్ద ఉన్న ప్రైవేటు హాస్టల్‌కు వచ్చాడు. అక్కడ ఫ్లెక్సీ కట్టగా..ఆ ప్రాంతంలో ఫ్లెక్సీ కట్టడం నిషేధం అని తెలుసుకుని.. తొలగించే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో పక్కనే ఉన్న విద్యుత్ విదుత్‌ట్రాన్స్‌ఫార్మర్ వల్ల షాక్‌కు గుర అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు వచ్చిన మరో స్నేహితుడు రామకృష్ణకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెదకాకాని పోలీసులు తెలిపారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం

విజయపురిసౌత్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయం నీటిమట్టం గురువారం నాటికి 579.50 అడుగులు ఉంది. ఇది 281.56 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9019 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 5226, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1200 , మొత్తం ఔట్‌ఫ్లో 15,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 15,445 క్యూసెక్కులు చేరుతోంది.

పులిచింతలలో..

అచ్చంపేట, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 43.84 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,881 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతోందని తెలిపారు.

పేరలి డ్రెయిన్‌కట్ట ఆక్రమణలపై చర్యలు

బాపట్లరూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పేరలి డ్రెయిన్ కట్ట స్వాహా అనే శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో మంగళవారం వెలువడిన కథనానికి జలవనరులశాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భార్గవి బుధవారం స్పందించారు. పేరలి డ్రెయిన్ కట్ట వద్ద రాత్రిళ్లు ఇసుక తవ్వకాల నివారణకు.. బాపట్ల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అలాగే కట్టపై ఉన్న అక్రమణలను తొలగించాలని వెస్ట్ బాపట్ల, ఆసోదివారిపాలెం పంచాయతీ కార్యదర్శులకు నోటీసులను ఇచ్చినట్లు తెలిపారు.

గణపవరం పీహెచ్‌సీని సందర్శించిన

ఆరోగ్య శాఖ కమిషనర్

నాదెండ్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం గ్రామ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జి.వీరపాండ్యన్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. సాయంత్రం 5.25 గంటల సమయంలో ఆయన ఆరోగ్య కేంద్రానికి వచ్చారు. ఐతే అప్పటికే సిబ్బంది వెళ్లి పోవడంతో పాటు తాళాలు వేసి ఉండటాన్ని ఆయన గుర్తించారు. ఈ సందర్భ ంగా ఆయన ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. సాధార ణ పర్యటనలో భాగంగానే ఆయన సందర్శించినట్లు సమాచారం.

వేగంగా బాపట్ల జిల్లా అభివృద్ధి

● కలెక్టర్ డాక్టర్‌వి.వినోద్‌కుమార్


మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రూ.3,191 కోట్లతో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణం జిల్లాను వేగంగా అభివృద్ధిలోకి తీసుకెళ్తుందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులపై సంబంధితాధికారులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర రాజధానికి బాపట్ల జిల్లా సమీపంలో ఉన్నందున ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పర్యాటకంగాను నూతన ఒరవడి సంతరించుకోనుందన్నారు. బాపట్లలో 9 ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. వీటిని త్వరగా పూర్తి చేస్తే అభివృద్ధితో పాటు కూడా పర్యాటకరంగా బాపట్ల జిల్లా విరాజిల్లుతుందన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నివేదికను పంపాలని అధికారులను ఆదేశించారు. స్వదేశ్ దర్శన్ పేరుతో రూ.97.52 కోట్లలతో పర్యాటకరంగం అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ఆదర్శనగర్ దగ్గర పేరలి డ్రైన్‌లో హౌస్ బోట్ ప్రాజెక్ట్‌ను సూర్యలంక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మరో రెండు ఎకరాల భూమిని పరిశీలించాలని ఆర్డీవోను ఆదేశించారు. హరితా బీచ్ రిసార్ట్స్ వద్ద రూ.7.50 కోట్లతో అధునాతన హంగులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. స్విమ్మింగ్ పూల్, 10 కాటేజీల పనులు త్వరగా ముగించాలన్నారు. చీరాలలోని 50 పడకల ఆసుపత్రికి రూ.23.75 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రికి మంజూరైన రూ.4లక్షల నిధులతో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇలా ప్రారంభమైన ప్రాజెక్టులతో జిల్లా అభివృద్ధి పథంలో నడుస్తుందని కలెక్టర్ వివరించారు. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయాలని, అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో మత్స్యశాఖ డీడీ గాలిదేవుడు, వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, ఆర్‌అండ్‌బీ డీఈ అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి హాకీ పోటీలకు

జమ్ములపాలెం విద్యార్థి


జశ్వంత్‌ను సత్కరిస్తున్న డీఈఓ పురుషోత్తం

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరువు జమ్ముల పాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి ఎస్.జశ్వంత్ ఎస్‌జీఎఫ్‌ఐ జాతీయ స్థాయి హాకీ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. తిరుపతి జిల్లా చంద్రగిరిలో గత నెల 22 నుంచి 24 వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి అండర్ -14 హాకీ చాంపియన్‌షిప్ పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన జశ్వంత్‌ను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వి.వి.కృష్ణారావు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ నగరంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం బుధవారం విద్యార్థి జశ్వంత్‌ను సత్కరించి అభినందించారు. దీనికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు బోయిన వీరచంద్రకు అభినందనలు తెలిపారు.

మహిళల హత్య కేసులో..

ఇద్దరికి పదేళ్లు, ఒకరికి మూడేళ్ల జైలు

తుళ్లూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని నెక్కల్లు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళల మరణానికి కారణమైన కేసులో ఇద్దరికి పదేళ్ల, ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ గుంటూరు 5వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి కె.నీలిమ బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. నెక్కల్లు గ్రామానికి చెందిన పసుపులేటి చినబాపయ్య, మరికొంతమంది తమ తాతల కాలం నుంచి బీ ఫాం కలిగిన స్థలంలో ఇళ్లు కట్టుకుని జీవిస్తున్నారు. పసుపులేటి చినబాపయ్య బాబాయి చలపతిరావుకు కూడా సమీపంలోనే స్థలం ఉంది. ఆ పక్కనే పసుపులేటి నాగుల్ మీరాకు 7 సెంట్ల స్థలం ఉంది. ఈ రెండింటికి మధ్య చిన్న వాగు నుంచి నీరు స్థలాలకు వెనకవైపున ఉన్న చెరువులోకి వెళ్తుంటుంది. అదే గ్రామానికి చెందిన ఆలూరి బ్రహ్మయ్య ఎకరానికిపైగా విస్తీర్ణంలో షెడ్డును వేసి అద్దెకిచ్చాడు. ఈ క్రమంలో షెడ్డుకు వెళ్లడానికి దారి కోసం చలపతిరావు, మీరావలి స్థలాల మధ్య ఉన్న వాగును మట్టితో పూడ్పించాడు. ఈ క్రమంలోనే చలపతిరావు స్థలంలోనూ మట్టిన పోయించి దారిగా మార్చాడు. దీంతో వివాదం తలెత్తి 2019 ఏప్రిల్ 5న సాయంత్రం ఘర్షణకు దారితీసింది. చినబాపయ్యతోపాటు బంధువులపై ఆలూరి సుధాకర్, ఆలూరి విజయబాబు అలియాస్ అజరు, ఆలూరి బ్రహ్మయ్య, యర్రమాసు శ్రీనివాసరావు, ఆలూరి వెంకటేశ్వర్లు, ఆలూరి ఆదినారాయణ దాడి చేశారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు ట్రాక్టర్‌లో ఎక్కిస్తుండగా ఆలూరి సుధాకర్ కారుతో వచ్చి చినబాయ్య తల్లి పసుపులేటి మహాలక్ష్మి, భార్య పసుపులేటి వీరకుమారిని ఢీకొట్టాడు. అదేకారులో యర్రమాసు శ్రీనివాసరావు, ఆలూరి అజరు కూడా ఉన్నారు. అనంతరం తీవ్రంగా గాయపడిన మహిళలిద్దర్నీ గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా.. మహాలక్ష్మి మృతి చెందింది. వీరకుమారి ఓ ప్రైవేటు హాస్పిటల్ చికిత్స పొందుతూ చనిపోయింది.. ఈ ఘటనపై చినబాపయ్య ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ నివేదికను సీఐలు ఎన్.శ్రీధర్‌బాబు, టి.విజయకృష్ణ కోర్టులో దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో ఆలూరి సుధాకర్, యర్రమాసు శ్రీనివాసరావుకు పదేళ్ల జైలు, రూ.10 వేల చొప్పున జరిమాన విధించారు. ఆలూరి అజరుకు మూడేళ్ల జైలు, రూ.3 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరుపున టి.దుర్గాప్రసాద్ వాదనలు వినిపించారు. సాక్షులను కానిస్టేబుల్ శ్రీనివాస నాయక్ కోర్టులో ప్రవేశపెట్టారు.

41,369 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 43,369 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 41,814 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 12,872 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఏసీ కామన్ వెరైటీ		
334	10000	17000	334	10500	16800
నెంబరు. 5	11500	15600	నెంబరు. 5	11000	15500
273	----	----	273	---	---
341	10500	16800	341	12000	17300
4884	---	---	4884	12000	14200
సూపర్ 10	---	----			
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15500	తేజ	11000	15000
షార్క్-1	----	----	బ్యాడిగి 355	11000	17500
బ్యాడిగి	10500	17200	దేవనూరు డీలక్స్	10500	16000
దేవనూరు డీలక్స్	11000	16500	తాలుకాయలు	5000	7800
ఆర్మూరు	10500	13300			

బాపట్ల వార్తలు

సుందరంగా నిర్మించారు... ప్రారంభించటం మరిచారు

● కాలం చెల్లిన భవనంలోనే క్లాస్ రూమ్‌లు ● నేడు మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం


సిద్ధమైన బాపట్ల మున్సిపల్ హైస్కూల్ భవన సముదాయం

బాపట్ల,డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాది డిసెంబరు 7న బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో మెగా పేరెంట్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖా మంత్రి లోకేశ్‌తోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. మీటింగ్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు నిలిచిపోయిన మూడంతస్థుల హైస్కూల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏడాది పూర్తి కాకముందే భవన సముదాయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. దీనిపై మంత్రి లోకేశ్ ఎక్స్‌వేదికగా అప్పట్లో స్పందించారు. మేమిచ్చిన మాట నిలబెట్టుకున్నాం...మంచి ఫలితాలు సాధించి బాపట్ల మున్సిపల్ హైస్కూల్ పేరు నిలబెట్టాలని విద్యార్థులు, ఉపాధ్యాయులను ఆయన కోరారు. ఇదిలా ఉండగా మూడో సారి మెగాపేరెంట్ అండ్ టీచర్స్ సమావేశం నాటికి కూడా భవనాన్ని ప్రారంభించకుండా వదిలేశారు. దీనివల్ల పాతభవనంలోనే విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నారు. కాలం చెల్లిన ఈ భవనం పెచ్చులూడి పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి దీనిని త్వరితగతిన ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేయాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాపట్ల-మార్కాపురం రైల్వేలైన్ సర్వే కోరుతూ ఎంపీ వినతి


కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ తెన్నేటి

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల-మార్కాపురం రైల్వేలైన్ సర్వే కోసం కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి లోక్‌సభ ప్యానల్ స్పీకర్, ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ వినతిపత్రం అందజేశారు. బాపట్ల, మార్కాపురం మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ రైల్వేలైన్ నిర్మాణం సాధ్యత ఆధ్యయనం, తుది స్థానం సర్వేలను తక్షణమే చేయాలని ఆయన కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వేలైన్ బాపట్ల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు మీదగా మార్కాపురం వరకు పయనిస్తుంది. ఇది బాపట్ల, ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల ఆకాంక్ష అని ఎంపీ పేర్కొన్నారు. అద్దంకి పరిసరప్రాంతాలలో ఉన్న సున్నపురాయి ఎగుమతి, గ్రానైట్ నిక్షేపాల భారీ రవాణాకు రైలుమార్గం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రవాణ ఖర్చులు తగ్గుతాయన్నారు. ఈ ప్రాజెక్ట్ ఖర్చు ప్రయోజన దృక్పథం అత్యంత అనుకూలంగా ఉందని పేర్కొంటూ ప్రజల దీర్ఘకాలిక అకాంక్షను నెరవేర్చటానికి తక్షణమే స్పందించాలని కేంద్రమంత్రికి ఎంపీ తెన్నేటి విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ విద్యకు పెరిగిన ప్రాముఖ్యత

● వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనారాణి

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచీకరణ వలన వ్యవసాయ విద్య ప్రాముఖ్యత పెరిగిందని, భారతీయ వ్యవసాయ రంగం మీద దీని ప్రభావం ఆశాజనకంగా ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనారాణి అన్నారు. కళాశాలలో బుధవారం జాతీయ వ్యవసాయ విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అసోసియేట్ డీన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మాజీ కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రమాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ కె.జయలలిత, డాక్టర్ కె.సుశీల, డాక్టర్ సి.సంధ్యారాణి, డాక్టర్ హైమా జ్యోతి, డాక్టర్ ఎన్.తుషార, డాక్టర్ కేఎస్ఆర్ పాల్, డాక్టర్ ఎం.ఉదయ్‌భాస్కర్, డాక్టర్ జి.విజయ్‌కుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది, ఈఎల్‌పీ జర్నలిజం విద్యార్థినులు, లయోల పబ్లిక్ స్కూల్, సరస్వతీ స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న అసోసియేట్‌డీన్, అధ్యాపకులు

డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో...

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం వ్యవసాయ విద్యాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిగా పనిచేసిన డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను స్మరించుకుంటూ ఆయన పటానికి పుష్పాంజలి ఘటించారు. వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు, డాక్టర్ కృపావతి, డాక్టర్ కేవీఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎ.అశోక్‌కుమార్ పాల్గొని భారతీయ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయటంలో వ్యవసాయ విద్య కీలకపాత్ర పోషిస్తుందని వివరించారు.


కార్యక్రమంలో పాల్గొన్న హెచ్సినాయిక్స్ సంస్థ అధిపతి హరగోవింద ప్రసాద్‌బన్సాల్, ముప్పలనేని తదితరులు

సాంకేతికత ప్రతి ఒక్క రంగంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది

● హెచ్చినాయిక్స్ సంస్థ అధిపతి హరగోవింద ప్రసాద్‌బన్సాల్

బాపట్ల రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో 6జీ రీసెర్చ్ సెంటర్ ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. కళాశాలలో ఈసీఈ విభాగంలో బహుళజాతి సంస్థ అయిన హెచ్చినాయిక్స్ ఆధ్వర్యంలో పరస్పర అంగీకారంతో రీసెర్చ్ సెంటర్‌ను లాంఛనంగా ప్రాంభించారు. హెచ్చినాయిక్స్ అధిపతి హరగోవింద ప్రసాద్‌బన్సాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో 6జీ సాంకేతికత ప్రతి ఒక్క రంగంలో ప్రముఖపాత్ర వహిస్తుందని తెలిపారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి ప్రయోగశాలలు తమ కళాశాలకు గుర్తింపుతోపాటు నూతన సాంకేతిక ఒరవడిని అందిపుచ్చుకోవటానికి ఎంతో అవసరమని తెలిపారు. సెక్రటరి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ 6జీ సాంకేతిక అనేది అధ్యాపకులు, విద్యార్థులు విభిన్న ప్రాజెక్ట్ రూపకల్పన, వివిధ రంగాలకు అనుసంధానం చేయటంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, జాయింట్ సెక్రటరి దొడ్డపనేని వెంకయ్యాచౌదరి, ప్రిన్సిపాల్ రమాదేవి ఈసీఈ విభాగాధిపతి చంద్రమోహన్ పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారమే : సీఐ

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ర్యాగింగ్‌కు పాల్పడితే భవిష్యత్తు అంధకారమౌతుందని పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డీడీ స్మిత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలె సీఐ రాంబాబు మాట్లాడుతూ ర్యాగింగ్ చట్టాలు, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, శక్తియాప్ వినియోగం, సైబర్ నేరాల రకాలు గురించి వివరించి వాటిపై అవగాహన కలిగియుండాలన్నారు. కళాశాల ఓఎస్ఏ డాక్టర్ కె.కృపావతి, డాక్టర్ జి.రవిబాబు, డాక్టర్ కె.వి.ఎస్.రామిరెడ్డి, డాక్టర్ డి.విజయ్‌కుమార్, డాక్టర్ ఎ.అశోక్‌కుమార్, ఏవో పద్మ, తులసి తదితరులు పాల్గొన్నారు.

అతి సనాతనమైనది హైందవ ధర్మం : పొన్నపల్లి

నగరం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రతి హిందువు ధర్మరక్షణకై కట్టుబడి ఉండాలని దేవాలయాల జిల్లా ప్రముఖ పొన్నపల్లి సత్యానారాయణ అన్నారు. నగరంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో సమరససేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా బాలవికాస కన్వీనర్ వై.సీతాపతి మాట్లాడుతూ ఈనెల 4న సామూహిక హారతులు, నగర సంకీర్తనలు, వారం భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామ ధార్మికసమితి సభ్యుల ద్వారా ఈ కార్యక్రమాలన్ని నిర్వహించాలన్నారు. మండల సహాయ కన్వీనర్ యార్లగడ్డ చింతయ్య, మండల కమిటి సభ్యులైన జీ.సుబ్బారావు, కె.జగన్‌మోహన్‌రావు, వివిధ గ్రామ కన్వీనర్లు బి.రాజేష్, బుర్ర కోటేశ్వరరావు, రమాదేవి, మల్లేశ్వరి, చింతల మురళీకృష్ణ, రేపల్లె సబ్‌డివిజన్ ధర్మప్రచారక్ పాల్గొన్నారు.



చిన్నమట్లపూడి జరిగిన సభలో మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో గ్లోరియా తదితరులు

ప్రభుత్వ గిట్టుబాటు ధరకే ధాన్యం కొనుగోలు

● ఆర్డీవో రామలక్ష్మి

నగరం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకే రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తామని, దళారులను నమ్మవద్దని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. చిన్నమట్లపూడిలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రానున్న మూడు సీజన్‌లలో రైతుసేవా పరిధిలోని విజన్ యాక్షన్ ప్లాన్ రైతుసేవాకేంద్రం ద్వారానే జీడీపీ, జీవీఏ పెరుగుదల గురించి పంచసూత్రాల అమలుపై రైతులకు వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు కొంత సంయమనం పాటించాలని సూచించారు. మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ రైతు మేలు కోరే విధంగా రైతన్నా మీకోసం కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లోని రైతుసేవాకేంద్రాల్లో విజన్‌యాక్షన్‌ప్లాన్ రైతుసేవాకేంద్రం సిబ్బంది ద్వారా తయారు చేయటం జరుగుతుందని, తద్వారా రైతులకు మేలు జరిగే విధంగా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు చింతల సుబ్బారావు, మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

దేశానికి రైతులే వెన్నుముక : ఆర్డీవో

కర్లపాలెం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దేశానికి రైతులే వెన్నుముక అని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆర్డీవో గ్లోరియా అన్నారు. కర్లపాలెం మండలం పేరలి రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతన్నా మీకోసం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ తక్కువ వడ్డీకి రుణాలు, రైతుకి సాన్, రైతన్న కోసం వంటి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా రైతు అభివృద్ధిని ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షాకీర్ పాషా, ఆర్ఐ మాధవ కిరణ్, డీపీఎం హుస్సేన్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, వ్యవసాయాధికారి సుమంత్‌కుమార్, మొహిద్దీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

చింతాయపాలెం...

తక్కువ ఖర్చులు, నాణ్యమైన దిగుబడులు ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమని ఐసీఆర్‌పీ శామ్యూల్ అన్నారు. కర్లపాలెం మండలం చింతాయపాలెం రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఆదాయం పెరగడం కోసం రైతన్న కోసం బుధవారం కార్యక్రమం నిర్వహించారు. శామ్యూల్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ఎంతో మేలు అన్నారు. కషాయాలు, ఆవుపేడతో పండించిన పంటలు తక్కువ ఖర్చు, నాణ్యమైన దిగుబడులతోపాటు అధిక ఆదాయం రైతులకు వస్తుందని సూచించారు. కార్యక్రమంలో వీఏఏ లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

కొల్లూరులో...

కొల్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రైతన్నా మీ కోసం ముగింపు సందర్భంగా గ్రామసభను వ్యవసాయాధికారులు నిర్వహించారు. కొల్లూరులోని రైతు సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభలో ఏవో బుష్ మాట్లాడుతూ, రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఐదు సూత్రాల ప్రాతిపదికన ప్రభుత్వం రూపొందించడం జరిగిందన్నారు. అతిథులు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమాన్ని అమలు చేసిందని, తద్వారా రైతులకు నష్టపరిహారం, గిట్టుబాటు ధర వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలో ఏఈవో వంశీ, వీఏఏ రాజు, రైతులు పాల్గొన్నారు.

చెరువుజమ్ములపాలెంలో...

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ కె.ధనరాజు తెలిపారు. మండలంలోని చెరువుజమ్ములపాలెం రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏడీఏ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ బి.కృష్ణవేణి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త అచ్యుతరామరాజు, మండల వ్యవసాయాధికారిణి కె.శారద, గ్రామ టీడీపీ అధ్యక్షులు చెన్నుపాటి కిషోర్, రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ కె.ధనరాజు

గుళ్ళపల్లిలో...

చెరుకుపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రైతన్నా మీకోసం వారోత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం గుళ్ళపల్లి రైతుసేవాకేంద్రంలో రైతులకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎండీ ఫారూఖ్ మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు గురించి వివరించారు. రైతులు ఎరువులతో పాటు నానోయూరియా పిచికారి గురించి వివరించారు. అలాగే రైతుల సూచనలు, సలహాలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, మండల ప్రత్యేక అధికారి మాధవి, ఆయా గ్రామాల ఆర్ఎస్‌కే సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో...

మండల పరిధిలోని పల్లెకోన గ్రామంలో నిర్వహించిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.వేణుగోపాల్ పాల్గొని ప్రభుత్వం రైతుల కోసం తీసుకువచ్చిన రైతన్నా మీ కోసం కార్యక్రమం గురించి వివరించారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, పశు పోషణ రంగానికి కూడా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పౌల్ట్రీ పాలసీ కూడా ప్రవేశ పెట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, డిటి శాంతలక్ష్మి, మండల వ్యవసాయాధికారి బ్రహ్మారెడ్డి, వీఏఏ రత్నరాజు, రైతులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై వివక్ష చట్టపరంగా నేరం

● ప్యానల్ న్యాయవాది దగ్గుమల్లి కిరణ్‌కుమార్


న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ప్యానల్ న్యాయవాది కిరణ్‌కుమార్

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుల పట్ల వివక్ష చట్టపరంగా నేరమని ప్యానల్ న్యాయవాది దగ్గుమల్లి కిరణ్‌కుమార్ తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 6వ అదనపు జిల్లా జడ్జి కె.శ్యాంబాబు ఆదేశాల మేరకు మున్సిపల్ పాఠశాలలో బుధవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవితా సెంటర్ డీజీ కరుణకుమారి, ఉపాధ్యాయులు షేక్ ఖాశింబాబు, షేక్ మహబూబ్ సుభానీ, జి.ముక్తేశ్వరరావు, ఎం.రేవతి, పారా లీగల్ వలంటీర్ నల్లమోతు శామ్యూల్ జాన్సన్ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో...

కర్లపాలెం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం మండలం ఎంపీపీ స్కూల్ ఇందిరానగర్ భవితాసెంటర్‌లో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంఈవోలు మనోరంజని, విజయశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను విభిన్న ప్రతిభావంతులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు డి.శైలజ, ఎం.లక్ష్మీభవాని, చందన, జాన్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వేమూరులో...

వేమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగ పిల్లల ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక విధాలుగా ప్రోత్సాహన్ని అందిస్తున్నాయని మండల విద్యాశాఖాధికారి-2 అంకమ్మరావు అన్నారు. వేమూరులోని భవిత కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఐఈఆర్‌పి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంకమ్మరావు మాట్లాడుతూ, సామాజిక విద్యా, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాలలోనూ దివ్యాంగుల ఎదుగుదలకు ప్రభుత్వం ఎంతగానో సహకారం అందిస్తుందని అన్నారు. పిల్లలకు అనేక పోటీలు నిర్వహించి విజేతలైన వారికి సర్టిఫికెట్లు, వినికిడి లోపం ఉన్న పిల్లలకు వినికిడి యంత్రాలు, నడవలేని పిల్లలకు సీపీ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రమాదేవి, దివ్యాంగ పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అద్దేపల్లిలో...

భట్టిప్రోలు (కొల్లూరు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. అద్దేపల్లి భవిత కేంద్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు దేవరాజు, పి.లాజరు పాల్గొని మాట్లాడుతూ, విభిన్న ప్రతిభావంతుల్లో కూడా ప్రతిభ పాటవాలు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు గమనించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం రంగయ్య, ఉపాధ్యాయులు రత్నాకర్, సురేష్, నరసింహారావు, సుభాషిణి పాల్గొన్నారు.

చందోలులో...

పిట్లలవానిపాలెం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలోని భవితా సెంటర్‌లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారులు ఎస్‌వి శివబాబు, కె.రాజారత్నం ముఖ్యఅతిథులుగా పాల్గొని విభిన్న ప్రతిభావంతుల చిన్నారులు గురించి, వారి ప్రతిభను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.గూడారంకయ్య, ఫిజియోథెరపిస్ట్ ఆర్.శ్రీధర్, ప్రత్యేక ఉపాధ్యాయులు బి.అనీల్ కుమార్, వై.శ్రీనివాసరావు, ఎం.రత్నబాబు, సీఆర్ఎంటీ కె.ముసలయ్య, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో...

చెరుకుపల్లి, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని చెరుకుపల్లి భవితాసెంటర్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఎంఈవో నవీన్‌కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎంపీపీ స్కూల్ చెరుకుపల్లి హెడ్‌మాస్టర్ డి.రాంబాబు, ఉపాధ్యాయులు బాలాజీ, సాంబయ్యనాయక్, ఐ.అరుణ, బొర్రుశ్రీనివాసరావు, బషీర్, భవితసెంటర్ ఉపాధ్యాయులు మహాలక్ష్మి, రవీంద్ర పాల్గొన్నారు.

రేపల్లెలో...


అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయ సంఘ నాయకుడు గౌరీశంకర్

రేపల్లె, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) : ప్రతిభావంతుల ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టిసారించి పరిష్కరించాలని అరుణశ్రీ వికలాంగుల సంఘం అధ్యక్షుడు జానం మురళీకృష్ణ అన్నారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం విశ్వశాంతి పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిభావంతులు ఆర్థికంగా బలపడే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర దివ్యాంగుల నాయకులు నీలా జోజిబాబు మాట్లాడుతూ ప్రతిభావంతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఉపాధ్యాయ సంఘ నాయకుడు కోడే గౌరీశంకర్ మాట్లాడుతూ ప్రతిభావంతులకు ప్రభుత్వం చిన్నపాటి దుకాణాలు పెట్టుకుని జీవించే విధంగా రుణాలు మంజూరు చేయించి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు మేకా రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్‌లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. సీఐటీయూ నాయకులు సీహెచ్ మణిలాల్, స్టాలిన్, ఖాదర్, మేకా ఉమామహేశ్వరరావు, గౌతమబుద్ధ, గోపీనాథ్, ఓబులేశ్వరరావు, కృష్ణామాస్టరు పాల్గొన్నారు.

చేతి వృత్తిని కబ్జా చేస్తున్నారని నాయీబ్రాహ్మణుల నిరసన

బాపట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వృత్తి పనిని కబ్జా చేయొద్దంటూ నాయీబ్రాహ్మణులు, బీసీ నాయకులు నిరసన తెలిపారు. చీలురోడ్డు సెంటర్‌లోని మహాత్మాజ్యోతిరావుఫూలే విగ్రహం ఎదుట పిల్లలకు హెయిర్ కటింగ్ చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీసీ బడుగు, బలహీనవర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉప్పాల మురళిగౌడ్, నాయీబ్రాహ్మణ నాయకులు చిరంజీవి, నరసింహారావు, ఎం.రవీంద్రనాథ్ పాల్గొని నిరసన తెలియజేశారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227
99854 02292

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

భట్టిప్రోలు (కొల్లూరు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు. భట్టిప్రోలుకు చెందిన వేల్పూరి శ్రీనివాసరావుకు రూ.7,969, మద్దుల సత్యనారాయణకు రూ.23,645, నంబూరి మేరిరాణికి రూ.8 వేలు, సమీర్‌బేగ్‌కు రూ.32,639, బొమ్మిశెట్టి ఉషారాణికి రూ.46 వేలు, ఆదిన రామారావుకు రూ.67 వేలు, బేగ్ రహుమున్నీసాకు రూ.31,084, సముద్రాల రాజకుమారికి రూ.20 వేలు, గుత్తావారిపాలేనికి చెందిన వాకా సామ్రాజ్యంకు రూ.22,110, వెల్లటూరుకు చెందిన బండికోలు విజయలక్ష్మికి రూ.25 వేలు, వెనిగళ్ల పద్మకు రూ.20 వేల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి, రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, మైనేని మురళీకృష్ణ, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, గుత్తికొండ జ్ఞానానందకుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం వాయిదా

కొల్లూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కొల్లూరులో గురువారం తలపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం వాయిదా పడినట్లు ఎంపీడీవో కె.నరసింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. కార్యక్రమం నిర్వహించే తదుపరి తేదీని మళ్లీ ప్రకటిస్తామని చెప్పారు.

టీడీపీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి : గూడపాటి

రేపల్లె, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో నూతనంగా ఎన్నికైన కమిటీల సభ్యులు కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి పార్టీని మరింత బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు అన్నారు. ఉప్పూడిరోడ్డులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం పట్టణంలో నూతనంగా ఎన్నికైన వార్డు, క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌ల అనుబంధ విభాగాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమిప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికార్యక్రమాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాలన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల లోపు పట్టణంలో ఆయా వార్డుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు జీవీనాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయల నిధులు మంత్రి అనగాని సత్యప్రసాద్ మంజూరు చేయించారని వాటి ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగూడపాటి శ్రీనివాసరావు

విద్యార్థులు పంటలు, భూసారంపై అవగాహన కలిగి ఉండాలి

చుండూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే పంటలు, భూసారం, పంట దిగుబడులు వంటి వాటిపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని ఆత్మ గుంటూరు ప్రాజెక్టు డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. యడ్లపల్లి శ్రీఆలపాటి వెంకట్రామయ్య జడ్పీ పాఠశాల విద్యార్థులకు బుధవారం భూసారం పరీక్షలు, భూమి ఆరోగ్యం, భూసారం ప్రాముఖ్యత వివరించారు. బాపట్ల వ్యవసాయధికారిణి బి.అంజిరెడ్డి మట్టి నమూనాల సేకరణ విధానం, భూసార పరీక్షల వలన లాభాలు, నేల స్వభావం, ఉదజని సూచిక, లవణ సూచిక, సేంద్రీయ కర్బనం, వివిధ పోషకాల లభ్యత వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఆత్మ వ్యవసాయ అధికారి రాజవంశీ మాట్లాడుతూ, విద్యార్థులు, భూసార పరీక్షలపై అవగాహన ద్వారా తమ తల్లిదండ్రులు పండించే పంటల పోషకాల లోపాన్ని తెలుసుకుని వారికి తగిన సూచనలు ఇవ్వవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కుర్రా శ్రీనివాసరావు, ఏవో ఆదాంబాబు, ఉపాధ్యాయులు రాంబాబు, ప్రసాద్‌బాబు, వెన్లీ, సాయివెంకట్ పాల్గొన్నారు.

వైభవంగా హనుమత్ వ్రత మహోత్సవం


జంపని వీరాంజనేయస్వామికి పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

వేమూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జంపని గ్రామంలో ఉన్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో బుధవారం హనుమత్ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష వార్షిక సేవలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత అనంతరం వైఖానస ఆగమ శాస్త్ర పండితులు శ్రీమాన్ దీవి లక్ష్మీనరసింహాచార్యులు పర్యవేక్షణలో పంచామృతాభిషేకం జరిపి పట్టు వస్త్రాలు గజమాలతో స్వామి వారిని అలంకరించారు. స్వర్ణ కమలాలతో అష్టోత్తర శతనామ పూజ జరిపారు. సీతారామాంజనేయ భజన సమాజం వారు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. సాయంత్రం స్వామికి సహస్రనామ అర్చన అనంతరం హనుమత్ వ్రత కథ విశేషాన్ని అర్చకులు శ్రీనివాసమూర్తి భక్తులకు వివరించారు. పల్లకి ఉత్సవం నిర్వహించారు. వార్షిక పూజాకర్తలు కంచర్ల ఉమాదేవి, తలశిల గంగాధర్, తలశిల ఈశ్వరరావు, నందిరాజు చంద్రశేఖరరావు, మేడికొండూరు హనోహర్‌బాబు, సమ్మెట బసవేశ్వరరావు, గ్రామానికి చెందిన చక్రధారి కుటుంబీకులు పాల్గొని ఉత్సవాన్ని నిర్వహించారు.

వలివేరు పోలింగ్ బూత్ పరిశీలకుడిగా కావూరి

బాపట్ల రూరల్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మార్కెట్ యార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి వేమూరు నియోజకవర్గం వలివేరు మండలంలోని పోలింగ్ బూత్‌లకు పరిశీలకులుగా నియమితులయ్యారు. దీనిలో భాగంగా బుధవారం వలివేరు బూత్ ఇన్‌చార్జిలతో సమావేశమై బూత్ ఇన్‌చార్జీలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి గ్రామంలోని ప్రజలకు తెలియజేయాలని పార్టీ నాయకులకు సూచనలు చేశారు.



పట్టణంలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో కొక్కిలిగడ్డ మీరాసాహెబ్ సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్‌ను అనగాని శివప్రసాద్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, కొపనాతి రాజశేఖర్, డి.పిచ్చయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - రేపల్లె.

ముఖేష్, ప్రణవి ద్వయానికి రజితం



రజిత పతక విజేతలు ముఖేష్, ప్రణవి

గుంటూరు(క్రీడలు) డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరుగుతున్న ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో నేలవల్లి ముఖేష్, ద్వారం ప్రణవిల జంట రజత పతకం సాధించింది. చివరి రోజైన బుధవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్ టీం విభాగంలో వీరికి పతకం లభించింది. కేఎల్ వర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన నేలవల్లి ముఖేష్ (గుంటూరు), ప్రణవి (ఒంగోలు)లు ఫైనల్‌లో పంజాబ్ యూనివర్సిటీ (చండీఘర్) జంట ఒలింపియన్ సరబ్ జ్యోత్ సింగ్, అంతర్జాతీయ క్రీడాకారిణి పాలక్ గులియాతో హోరా హోరీ తలపడ్డారు. స్కోర్ 15/15 ఉండగా చివరి షాట్ కు ముందు పంజాబ్ యూనివర్సిటీ కోచ్ టైమ్ ఔట్ తీసుకొని వీరి ఏకాగ్రతను దెబ్బ తీయడంతో చివరి 2 పాయింట్లు కోల్పోయి 17/15తో రజతంతో సరిపెట్టుకున్నారు. యూనివర్సిటీ గేమ్స్‌లో ముఖేష్‌కు ఇది మూడో పతకం. షూటింగ్‌లో మొత్తం 4 పతకాలతో కేఎల్ యూనివర్సిటీ 4వ స్థానంలో నిలిచింది. ముఖేష్, ప్రణవిలను రాష్ట్ర రైఫిల్ అసోసియేషన్ కార్యదర్శి డి.రాజకుమార్, వర్సిటీ స్పోర్ట్స్ విభాగం డీన్ కాకర్ల హరికిషోర్, పీడీలు గుంటి గౌతం, శ్రీహరి అభినందించారు.

విద్యుత్ శాఖ ఈఈగా నాగేశ్వరరావు

గుంటూరు, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గుంటూరు టౌన్ 1 విద్యుత్ ఈఈ టి.శ్రీనివాసబాబు పదోన్నతిపై ఎస్ఈగా విజయవాడలోని కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ పోస్టుకు టెక్నికల్ ఈఈగా వ్యవహరిస్తున్న పి.నాగేశ్వరరావును ఇంచార్జిగా నియమిస్తూ సీఎండీ పి.పుల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు టౌన్ 1 ఆపరేషన్ డివిజన్ ఈఈ పోస్టుకు తీవ్రస్థాయిలో రాజకీయ ఒత్తిళ్లు రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ శాఖ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కాగా రోజుల వ్యవధిలోనే కొత్త ఈఈ నియామకం జరుగుతుందని చెబుతున్నారు.



నో.. సైలెన్స్



- బైక్ సైలెన్సర్లను ఇష్టానుసారం మారుస్తున్న ఆకతాయిలు
- గుండెలు హడలేలా విపరీత, వింత శబ్దాలు
- పాదచారులు, స్థానికులకు తీవ్ర అసౌకర్యం
- మోత మోగిస్తున్నా పట్టించుకోని రవాణ శాఖ
- విపరీత శబ్ద కాలుష్యంతో అనారోగ్య సమస్యలు



గుంటూరు(తూర్పు), డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ప్రశాంతంగా వెళ్తున్న సమయంలో బాణ సంచా పేలినట్లు, జంతువులు అరిచినట్లు శబ్దాలు.. ఒక్కసారిగా గుండెలు జల్లుమని... హడలి అటు చూస్తూ.. బైక్ సైలెన్సర్లతో ఆకతాయిల ఆగడాలు కనిపిస్తాయి. అంతులేని అతివేగం.. ప్రాణాలు హరించే సర్పంలా ద్విచక్రవాహనంపై మెలికలు తిరుగుతున్న లెక్కలేని తనం దర్శనమిస్తుంది. విచ్చలవిడితనంతో ప్రవర్తించే వీరంతా విద్యార్థులు, బాధ్యతలేని మైనర్లు, యువతే. వారిని ఎవరైన ప్రశ్నిస్తే గొడవకు దిగుతారు.. కొట్లాడుతారు. నగరంలో సైలెన్సర్లు మార్చి.. భారీ శబ్దాలతో మోత మోగించే ద్విచక్ర వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో శబ్ద కాలుష్యంతో పాటు ఆనారోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయి. ట్రాఫిక్, రవాణ శాఖలు వీరిని పట్టించుకోకపోవడంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

● ఖరీదైన సైలెన్సర్లు

షోరూంలలో కొనుగోలు చేసిన బైక్‌లను యువత సైలెన్సర్లను మార్చి భారీ శబ్దాలను వెలువరించే పరికరాలను అమర్చుతున్నారు. వీటి ఖరీదు రూ.5 వేలు నుంచి రూ.15 వేలు, వింత శబ్దాలు వినబడే కొన్ని సైలెన్సర్లు రూ.40 వేల వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. పైల్‌బోర్, కాక్‌టైల్ షార్కర్, డాల్ఫిన్, డెవిల్, మెగాఫోన్, క్రాకర్, రాకెట్ ఇతర పేర్లతో వీటిని అమ్ముతున్నారు. వీటికి ఎటువంటి అనుమతులు లేనప్పటికి యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. అధికారులు తనిఖీలు చేపట్టడం లేదు. వ్యాపారులపై చర్యలూ తీసుకోవడం లేదు.

● ఆరోగ్య సమస్యలు

60 డెసిబుల్స్‌లోపు శబ్దం వింటే ఎటువంటి ఇబ్బందులు ఉండవు. 100 డిసిబుల్స్ దాటితే గుండె జబ్బులు ఉన్నవారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తలనొప్పి, బ్రెయిన్ స్ట్రోక్ ఉన్న వారికి విపరీతమైన తలనొప్పి, చికాకు, చర్మ సంబంధిత వ్యాధులు తలెత్తుతాయి. 160 డెసిబుల్ శబ్దం దాటితే వినికిడి కణాలపై ప్రభావం చూపుతుంది. నరాలు దెబ్బతిని పాక్షిక వైకల్యం కలుగుతుంది. 190 డెసిబుల్ దాటితే కర్ణభేరి పగిలిపోతుంది. తద్వారా శాశ్వతంగా వినికిడి శక్తి కోల్పోతారని వైద్యులు చెబుతున్నారు.

● శబ్ద కాలుష్యాలపై కేసులు

శబ్ద కాలుష్య కారుకులైన వాహనదారులపై మోటారు వాహన చట్టం 1968 సెక్షన్ ప్రకారం 190(2) ప్రకారం రవాణ, పోలీసు అధికారులు కేసులు నమోదు చేస్తారు. తొలిసారి కేసు అయితే రూ 1,000 జరిమానా, రెండోసారి పట్టుబడితే రూ.2వేలుతో పాటు కఠిన చర్యలకు సిఫారుసు చేస్తారు. మరోసారి దొరికితే డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తారు. మోటారు కంపెనీ ఉత్పత్తి చేసిన బైకులకు విడి పరికరాలు మార్చడం చట్ట రీత్యా నేరమన్న విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలి. తప్పనసరి సమయంలో సైలెన్సర్ మార్చే సమయంలో దుకాణదారులు విధిగా సీ బుక్ కాపీ తీసుకోవాలి.

● సైలెన్సర్ మార్చుకోవాలంటే..

ద్విచక్ర వాహనానికి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత సామర్థ్యం కలిగిన సైలెన్సరును అమర్చుకోవాలి. గుర్తింపు పొందిన కంపెనీలు నిర్ణీత డెసిబుల్ శబ్దాన్ని వెలువరించే ప్రమాణాలతో సైలెన్సర్లను ఉత్పత్తి చేస్తాయి. 60 డెసిబెల్స్ వరకు శబ్దం వినేలా వీటిని తయారు చేస్తారు. వాటికి మాత్రమే అధికారులు అనుమతి ఇస్తున్నారు. సాధారణ మనిషి కూడా ఈ శబ్దాన్ని వినగలగుతాడు.

ప్రత్యేక డ్రైవ్ చేపడతాం

బైక్ సైలెన్సర్లపై ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం. గతంలో పట్టుబడిన సైలెన్సర్లను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశాం. మరోసారీ తనిఖీలు నిర్వహించి.. సైలెన్సర్లును స్వాధీనం చేసుకుంటాం. భారీ జరిమానాలు విధిస్తాం. వరుసగా పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేస్తాం. వీటిని అమ్మే డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి, నిబంధనలు వివరిస్తాం. ఆ తరువాతే కుడా అమ్మకాలు జరిపితే కేసులు నమోదు చేస్తాం.



- కే సీతారామిరెడ్డి,
జిల్లా ఉప రవాణా కమిషనర్



రెండో విడత
భూసమీకరణకు శ్రీకారం

(5వ పేజీ తరువాయి)

సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో 30 శాతం బ్లూ అండ్ గ్రీన్ ఉండేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ట్రంక్ రోడ్లు, ఎల్పీఎస్ జోన్లలో రోడ్లకు ఇరువైపులా, డివైడర్ మధ్య, రిజర్వాయర్ల చుట్టూ పచ్చదనం పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. ఈ పనులన్నీ జనవరి నెలాఖరు నుంచి ప్రారంబిస్తామన్నారు.

రైతుల ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వేగవంతం

రాజధానికి భూములిచ్చి ప్లాట్లు పొందిన రైతులను వెంటనే రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. మొత్తం 29,233 మంది రైతులకు 69,421 ప్లాట్లు కేటాయించగా కేవలం 2,168 మంది మాత్రమే 7,743 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. లంక అసైన్డ్ ప్లాట్లకు సంబంధించి ఇంకా 157 మంది రైతులకు 295 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందన్నారు. కొంతమంది రైతులు రిజిస్ట్రేషన్ కోసం మరింత సమయం కావాలని కోరుతున్నారని, ఇంకా రైతులకు 719 ఎకరాల మేర ప్లాట్లు కేటాయించాల్సి ఉందని తెలిపారు.

మరింత భూమి అవసరం

రాజధానిలో రెండో దశ ల్యాండ్ పూలింగ్‌లో 16,666 ఎకరాల మేర సమీకరణకు ఇప్పటికే ప్రభుత్వం జీవో జారీ చేసిందని మంత్రి నారాయణ చెప్పారు. ఈ భూమి రైల్వే ట్రాక్, రైల్వేస్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ సిటీ కోసం సమీకరిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, స్మార్ట్ ఇండస్ట్రీస్ కోసం మరికొంత భూమి అవసరం అవుతుందని, దీనికి సంబంధించి అధికారులతో కసరత్తు జరుగుతోందని మంత్రి చెప్పారు. గతంలో మాదిరిగా ల్యాండ్ పూలింగ్‌పై రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించేలా సీఆర్డీఏ కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నాలుగు గ్రామాలకు మినహాయింపు

సీఆర్డీఏ నుంచి కొన్ని అధికారాలను మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు ప్రభుత్వం బదిలీ చేసింది. పెనుమాక, నవులూరు, నిడమర్రు, ఉండవల్లి గ్రామాలను మినహాయించి మిగిలిన ఏరియాకు మాత్రమే ఈ అధికారాలను బదలాయించింది. సీఆర్డీఏ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద బిల్డింగ్ పర్మిషన్లు, లేఅవుట్ అనుమతులు, క్వారీయింగ్, పెట్రోలు బంకులు, ఫిల్లింగ్ స్టేషన్లు, సినిమా థియేటర్లకు ఎన్వోసీల జారీ, అనుమతి పొందిన లేఅవుట్లలో ప్లాట్ల సబ్ డివిజన్‌కు కమిషనర్‌కు అధికారాలను ఇచ్చింది. అలానే సర్వే చేసే అధికారం, సరిహద్దుల నిర్ణయంపైనా అధికారాన్ని కేటాయించింది. ప్రొవిజనల్ ఆదేశాల జారీ, షోకాజ్ నోటీసులు, కూలివేతకు ఆదేశాలు ఇవ్వొచ్చు. ఏదైనా నిర్మాణాలను నిలుపుదల చేయొచ్చు.

అడవి బిడ్డల ప్రతిభకు వేదిక

- కేఎల్‌యూలో ఘనంగా ఉద్భవ్-2025
- ప్రారంభించిన కేంద్ర మంత్రి జువల్ ఓరమ్
- గొప్ప మార్పునకు నాంది: మంత్రి సంధ్యారాణి
- ఆకట్టుకున్న గిరిజన విద్యార్థుల నృత్యాలు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖామంత్రి జువల్ ఓరమ్


సంప్రదాయ వాద్యాన్ని ఊదుతున్న కేంద్ర మంత్రి జువల్ ఓరమ్

తాడేపల్లి, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మరో అద్భుతమైన వేడుకకు రాష్ట్రం వేదికైంది. గిరిజన విద్యార్థుల ఆట పాటలు, సంస్కృతి, సాంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేశాయి. అడవి బిడ్డలలో దాగిన ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పే.. 6వ జాతీయ ఉద్భవ్ 2025 ఉత్సవాలను బుధవారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. తొలుత కేంద్ర మంత్రికి ఈఎంఆర్ఎస్ విద్యార్థులు గిరిజన సాంప్రదాయాల నడమ స్వాగతం పలికారు. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేఎల్‌యూలో మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎంఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఏపీలో తొలిసారిగా జరుగుతున్నాయి. 22 రాష్ట్రాల నుంచి 1647 మంది ఆరు నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు విచ్చేశారు. ఏపీలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించనున్నారు. ఉత్సవాల ప్రారంభం అనంతరం వేదికపై కేంద్ర మంత్రి జువల్ ఓరమ్ మాట్లాడుతూ.. గిరిజన చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని, అడవి బిడ్డల్లో దాగి ఉన్న ప్రతిభ ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఉద్భవ్ ఉత్సవాలు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. గిరిజన వ్యవహారాల శాఖకు వాజ్‌పేయి హయాంలోనే నామకరణం జరిగిందని గుర్తుచేశారు. ఐదేళ్ల గిరిజన సాంస్కృతి ఉత్సవాల సమయంలో తానే కేంద్ర మంత్రిగా ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు సైనిక్ స్కూళ్ల తరహాలోనే ఈఎంఆర్ఎస్ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రి ఓరమ్ స్పష్టం చేశారు. ఉద్భవ్ అంటే హృదయాంతరాల నుంచి బయటకు తీయడం అని, అందుకే ఈ ఉత్సవాలకు ఆ పేరు పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గిరిజన స్టాళ్లను ఆయన పరిశీలించారు. అరకు కాఫీ స్టాల్‌ను సందర్శించారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి కేంద్ర మంత్రికి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న ఏపీ ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి ప్రశంసించారు.

ఉద్భవ్.. గొప్ప మార్పునకు వేదిక

ఉద్భవ్ వేడుక కాదని, గొప్ప మార్పునకు వేదికని రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభ, సృజనాత్మకతను బయటకు తీసి విశ్వాసం నింపాలన్నదే లక్ష్యమన్నారు. కొత్త పరిచయాలు, కొత్త సాంప్రదాయాలు తెలుసుకునే అవకాశం ఈ ఉద్భవ్ వల్ల సాధ్యపడుతుందన్నారు. 405 ఈఎంఆర్ఎస్ స్కూళ్ల నుంచి 1647 మంది తరలివచ్చారని, ఏపీ నుంచి 110 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. గిరిజనుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో దేశవ్యాప్తంగా చిన్నారులు ఈ వేడుకలో పాల్గొనడం విశేషమన్నారు. వెనుకబడిన వర్గాలకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. ఏపీకి మరిన్ని ఈ ఎం ఆ ర్ ఎ స్ స్కూళ్లను మంజూరు చేయాలని కేంద్రమంత్రిని కోరారు. నెస్ట్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్సవ్ మాట్లాడుతూ ఈ కళా ఉత్సవాలుకు తొలిసారి ఏపీ వేదికగా నిలిచిందన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ 28 లక్షల మంది గిరిజనులు ఉన్న ఏపీలో ఈ ఉద్భవ్ ఉత్సవాలకు ఆతిథ్యమిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ హసన్ బాషా, నెస్ట్ కమిషనర్ అజిత్‌కుమార్ శ్రీవాత్సవలను సత్కరించారు. గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, గురుకులం కార్యదర్శి ఎం.గౌతమి, నెస్ట్ జేసీ బిపిన్ చంద్రరటూరి, కేఎల్‌యూ డీన్ ప్రొఫెసర్ జీపీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

వడ్డేశ్వరం కేఎల్‌యూ దేశ నలు మూలల నుంచి వచ్చిన ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాలల విద్యార్థులతో సందడిగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా చిన్నారులు నృత్యాలు ప్రదర్శించారు. వక్తృత్వం, రచన, చిత్రకళలు వంటివి నిర్వహించారు. తొలిరోజు ఉత్సవాలు ఘనంగా జరిగాయి.


సాంస్కృతిక కార్యక్రమాలు





స్క్రబ్ టైఫస్.. కలకలం

(5వ పేజీ తరువాయి)

బాధితుల ఇళ్లను సందర్శించి చికిత్స సమయంలో చేసిన వైద్య పరీక్షల గురించి ఆరా తీశారు. రుద్రవరం గ్రామానికి చెందిన జ్యోతి నవంబరు 1న పొలం పనులకు వెళ్లగా గుర్తు తెలియని పురుగు కుట్టింది. అప్పుడు సహజంగా ఏదో కుట్టిందిలే అని ఆమె పట్టించుకోలేదు. కొద్ది రోజులకు జ్వరం, ఒళ్లు నొప్పులు, శ్వాస, జీర్ణకోశ సమస్యలతో ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందగా జ్వరం తగ్గినా వాంతులు, విరోచనలు ప్రారంభమయ్యాయి. పురుగు కుట్టిన చోట దద్దుల వచ్చి పుండు ఏర్పడి తీవ్ర అనారోగ్యానికి గురైంది. గమనించిన కుటుంబసభ్యులు సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు గుంటూరుకు తీసుకెళ్లాలని సూచించారు. కాని కుటుంబసభ్యులు జ్యోతిని మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తీసుకువెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె రక్తనమూనాలను పరీక్షించగా స్క్రబ్ టైఫస్ వ్యాధి పురుగు కుట్టడం వల్ల అరుదైన వ్యాధి లక్షణాలతో మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. దీంతో సత్తెనపల్లి మలేరియా యూనిట్ అధికారి చంద్రశేఖర్ బుధవారం గ్రామంలో పర్యటించి వివరాలు ఆరా తీశారు. ఇదే లక్షణాలతో మృతి చెందిన రాజుపాలెంలోని పులిచింతల పునరావాస కేంద్రానికి చెందిన నాగమ్మ నివాస గృహం వద్దకు వెళ్లిన డాక్టర్లు రవితేజానాయక్, పాల్ రవి, వైద్య సిబ్బంది కుటుంబసభ్యుల నుంచి వివరాలు సేకరించారు. ఆమె ఇంటి పరిసరాల్లోని వారి నుంచి రక్త నమూనాలు సేకరించారు. ఆ తర్వాత చికిత్స పొంది కోలుకున్న కొత్తూరు గ్రామానికి వెళ్లి సాలెమ్మను విచారించారు.

ప్రాణాంతకం కాదు : డీఎంహెచ్‌వోలు

స్క్రబ్ టైఫస్ వ్యాధి అనేది ప్రాణాంతకం కాదని గుంటూరు, పల్నాడు డీఎంహెచ్‌వోలు డాక్టర్ కే విజయలక్ష్మి, డాక్టర్ రవి తెలిపారు. నల్లిని పోలిన చిన్న కీటకం స్క్రబ్ టైఫస్ అన్నారు. ఈ కీటకం కుడితే జ్వరం, వంటి నొప్పులు, కడుపు నొప్పి ఎక్కువగా ఉంటుందన్నారు. డాక్సీసైక్లిన్ అనే టాబ్లెట్ వేసుకుంటే వ్యాధి వెంటనే తగ్గుతుందన్నారు. స్క్రబ్ టైఫస్ కాటుతో సోకే బ్యాక్టీరియా ప్రభావాన్ని గుర్తించేందుకు గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రయోగశాల ఉందని తెలిపారు. పాజిటివ్‌గా గుర్తిస్తే చికిత్స అందిస్తారని తెలిపారు. పొలంలో పనిచేసే సమయంలో ఏదైనా పురుగులు కుట్టినట్టు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

రేపల్లె - మచిలీపట్నం రైల్వే లైన్ సర్వేకు డీపీఆర్

- లోక్‌సభలో ప్రకటించిన మంత్రి అశ్విని వైష్ణవ్

గుంటూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రేపల్లె, మచిలీపట్నం ప్రాంతాల ప్రజల చిరకాల కోరిక రైలు మార్గం డీపీఆర్ కోసం.. ఫీల్డ్ సర్వే చేపట్టినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. ఎంపీ బాలశౌరీ అడిగిన ప్రశ్నకు సమాదానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. 45.30 కిలోమీటర్ల పొడవునా ఈ రైలు మార్గం నిర్మించాల్సి ఉంటుందని, దీంతో పాటే రేపల్లె - బాపట్ల కొత్త రైలు మార్గం(46 కిలోమీటర్లు) సర్వే చేపట్టడానికి డీపీఆర్ మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

రెడ్డిపాలెం గూడ్స్‌షెడ్‌కు ఈసీఆర్‌టీ హోదా

రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డుని ప్రత్యేక కంటైనర్ రైల్ టెర్మినల్‌గా నోటిఫై చేసినట్లు గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుధేష్ణ సేన్ తెలిపారు. అమరావతి రాజధానికి సమీపంలో ఈ టెర్మినల్ ఉండటం, భవిష్యత్తులో లాజిస్టిక్ హబ్ కూడా ఏర్పాటు కానుండటంతో దక్షిణ మధ్య రైల్వే కంటైనర్ రవాణ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుత గూడ్స్ రవాణాతో పాటు కంటైనర్ ట్రాఫిక్‌ని కూడా ఇకపై రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డు నిర్వహిస్తుందని చెప్పారు. దీంతో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రవాణ సదుపాయాలను ఈ కంటైనర్ టెర్మినల్ అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. ప్రస్తుతం మిర్చి టిక్కీలు కంటైనర్ల ద్వారా చెన్నై పోర్టుకు రవాణా అవుతున్నాయన్నారు. కంటైనర్ టెర్మినల్ వల్ల రెడ్డిపాలెం గూడ్స్ షెడ్డు నుంచి సులభతరంగా చెన్నై పోర్టుకు చేర్చే అవకాశం ఉంటుందన్నారు.

కేజేఎస్ఎస్ సేవలు అభినందనీయం

- ఎన్నారై డాక్టర్ పోసాని వెంకటప్పయ్య

గుంటూరు(తూర్పు), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ బాలికా విద్యను ప్రోత్సహిస్తున్న కమ్మ జన సేవ సమతి (కేజేఎస్ఎస్) సేవలు అభినందనీయమని ఎన్నారై, డాక్టర్ పోసాని వెంకటప్పయ్య పేర్కొన్నారు. పలువురు ఎన్నారైలు సమీకరించిన రూ.25 లక్షల విరాళాన్ని బుధవారం కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరికి అందజేశారు. అనంతరం వెంకటప్పయ్య ప్రసంగిస్తూ ఎన్నారైలు పోసాని పార్థసారథి రూ.5లక్షలు, పోసాని వినీత్ ఆదిత్య రూ.5లక్షలు, పార్థసారథి రూ.5లక్షలు, పోసాని శివకుమారి, సౌజన్య రూ.10లక్షలు మొత్తం రూ.25లక్షల నగదు చెక్కును అందజేసినట్లు చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన హరేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం వెంకటప్పయ్యను సమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎన్నారై ప్రభాకరరావు, సమితి కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి, సంయుక్త కార్యదర్శులు రాయపాటి గోపాలకృష్ణ, ఘంటా పున్నారావు, వడ్లమూడి శివరామకృష్ణయ్య, కరణం పట్టాభి సీతారామరావు, మర్రిపూడి సీతారాయ్య, గౌరవ సలహాదారు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, పెద్ది సాంబశివరావు పాల్గొన్నారు.


మల్లెల హరేంద్రనాథ్ చౌదరికి చెక్కును అందజేస్తున్న డాక్టర్ పోసాని వెంకటప్పయ్య


కొల్లిపర సమీపంలో ధాన్యంపై కప్పిన పట్టాలపై నిలిచిన వర్షపు నీరు

ప్రకృతి దోబూచులాట


కొల్లిపర మండలం తూములూరు సమీపంలో ధాన్యాన్ని గోతాలకు ఎత్తుతున్న కూలీలు


కొల్లిపరలో వర్షానికి ధాన్యంపై పట్టలు కప్పుతున్న రైతులు

కొల్లిపర, వేమూరు డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) ప్రకృతి రైతులతో దోబూచులాడుతోంది. రెండు రోజుల నుంచి వర్షం తగ్గడంతో పాటు ఎండవచ్చింది. మళ్లీ వెంటనే బుధవారం మబ్బులు కమ్ముకొచ్చి వర్షం కురిసింది. దీంతో వరి ధాన్యాన్ని రక్షించుకోవటానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు తీశారు. ధాన్యరాసులను కాపాడుకునేందుకు పట్టాలు కప్పడం రైతులకు దినచర్యగా మారింది. ఉదయం ఎండ రావడం మధ్యాహ్నం నుంచి మబ్బులు కమ్ముకువచ్చి వర్షం పడడంతో రైతులు పడుతున్న శ్రమ మొత్తం నీరుగారిపోతోంది. కొల్లిపర మండలంలో సిరిపురం, అత్తోట, అత్తోట యాదవపాలెం, కుంచవరం, దంతలూరు గ్రామాల్లో వరి పంట ఎక్కువ శాతం కోతలు కాలేదు. భారీ వర్షం పడితే పంట ఎక్కడ దెబ్బతింటుందేమోనని.. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యంత్రాలతో నూర్పిళ్లు పూర్తి చేస్తున్నారు. బుధవారం తెల్లవారు జామున ఒక్కసారిగా మబ్బులు కమ్ముకొచ్చి వర్షం పడడంతో రైతులు హడావిడిగా ధాన్యాన్ని పట్టాలు కప్పి రక్షించుకున్నారు. కొన్ని చోట్ల రైతులు ఆరబెట్టిన ధాన్యం కురిసిన వర్షానికి పూర్తిగా తడిచిపోయింది.

ఉరుకులు పరుగులు

వేమూరు మండలంలో.. మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతుల పాట్లు అంతా ఇంతా కాదు. ధాన్యం రాసులపై పట్టాలు కప్పి చుట్టు నీళ్లు నిలవకుండా ఉండేందుకు జాలు చేశారు. మరికొన్ని చోట్ల హడావుడిగా ధాన్యాన్ని గోతాలు కట్టారు. కొన్ని ధాన్యం బస్తాలు వర్షానికి తడిసిపోయాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పైరు పూర్తిగా నేల వాలిపోయింది.


వేమూరులో వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు


వేమూరు: పోతుమర్రులో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పుతున్న రైతులు

అవీ..ఇవీ..

సెల్‌టవర్ నిర్మాణంపై కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న ప్రజలు

చీరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : గతంలోనే రెండు సెల్ టవర్లు ఉండగా, తాజాగా మరో టవర్ నిర్మాణం చేపడుతున్నారని చీరాల పుర పాలక సంఘం 2వ వార్డు పాపరాజుతోటకు చెందిన ప్రజలు కలెక్టర్ వినోద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో టవర్ నిర్మాణంపై అప్పటికే స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో బుధవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గతంలో రెంటింటి వలన ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మరో నిర్మాణం చేపడితే రేడియేషన్ ప్రభావంతో ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడతారన్నారు. వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ, వెంటనే విషయంపై విచారించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరం


సింగరకొండపాలెంలో బ్లీచింగ్ చల్లుతున్న విద్యార్థులు

అద్దంకిటౌన్, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి): గ్రామాలల్లో పారిశుధ్యం మెరుగుపరచడం ద్వారా అంటువ్యాధులు దూరమవుతాయని, విద్యార్థులు అవగాహన కలిగి ఉండి ప్రజలకు తెలియజేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ వి. మోహనరావు అన్నారు. మండలంలోని శింగరకొండపాలెం గ్రామంలో కేఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు 3వ రోజు బుధవారం 'ఆరోగ్యం- పరిశుభ్రత' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరీ సెక్రటరీ రవిప్రకాష్, నాగభూషణంలు విద్యార్థులకు పారిశుధ్యం మెరుగుకు తీసుకోవాల్సిన చర్యలు, ఉపయోగాలను తెలిపారు.. గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు వీధులు శుభ్రపరచడం, మురుగు కాలువలలో బ్లీచింగ్ చల్లడం, వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.షర్మిలారాణి, బోటనీ అధ్యాపకులు డి. రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆటలతో ఒత్తిడి నుంచి విముక్తి

● వేటపాలెంలో ఉపాధ్యాయుల ఆటల పోటీలు ప్రారంభం


ఉపాధ్యాయుల ఆటలు ప్రారంభిస్తున్న అధికారులు

వేటపాలెం(చీరాల), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులు ఆటల పోటీల్లో పాల్గొనడం వలన ఒత్తిడి నుండి విముక్తితో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని ఎంఈవో వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం వేటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభించారు. మెన్ ఉపాధ్యాయులకు క్రికెట్, ఉమెన్ ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విజేతలు డివిజనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. పోటీల్లో 55 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్తి, పోటీల కో - ఆర్డినేటర్ దేవభిక్షం పాల్గొన్నారు.


శింగరకొండలో వైభవంగా హనుమత్ వ్రతం

● ఇరుముడులు సమర్పించి దీక్షలు విరమించిన దీక్షాభక్తులు


పూజలందుకుంటున్న స్వామివారు, దీక్ష విరమిస్తున్న భక్తులు

అద్దంకి, డిసెం బరు 3 (ఆంధ్రజ్యోతి): శింగరకొండలో హను మత్‌వ్రతం పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉమ్మ డి ప్రకాశం, గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి సుమారు 250 మంది హనుమత్ దీక్షా భక్తులు బుధవారం స్వామి వారికి ఇరుముడులు సమర్పించి దీక్ష విరమించారు. ఉదయం ఆలయ ప్రదక్షిణ చేసి అనంతరం హనుమత్ వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. దీక్షాభక్తులు ఇరుముడులను స్వామి వారికి సమర్పించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకరరావు హనుమత్ మండలదీక్ష పూర్తి చేసి బుధవారం ఇరుముడి సమర్పించారు. హనుమాన్ నామస్మరణ తో శింగరకొండ మార్మోగింది. దీక్షాభక్తులకు అవసరమైన పూజా ఏర్పాట్లకు బల్లికురవ మండలం కొండాయపాలేనికి చెందిన దూళిపాళ్ల రామగోవిందు సహకారం అందించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ చుండూరి మురళీసుధాకారరావు, ఈవో అసిస్టెంట్ కమీషనర్ మదమంచి తిమ్మానాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు నూతి ప్రసాద్, బత్తుల చం ద్రశేఖర్, నాగమ్మ, వెంకటనారాయణమ్మ, ఆకుల కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

చినగజాం : స్థానిక హనుమసాయి కుటీరంలోని షిర్డి సాయిబాబా మందిరంలో సామూహిక హనుమత్ వ్రతాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలోని ధ్యానాంజనేయస్వామిని విశేషంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు.


6 వ వర్ధంతి
జననం : 15-01-1949
కీ||శే|| శ్రీ ధూళిపాళ్ల హనుమంతరావు గారు
మరణం : 04-12-2019
ఆప్యాయత, అనురాగాలకు మారు పేరైన మీరు భౌతికంగా దూరమై 6 సం||లు గడిచినా ఇంకా మా మధ్యే తిరుగుతున్నట్లుగా ఉంది.
బాధాతప్త హృదయాలతో...
భార్య: రవీంద్ర కుమారి
వాసు - కల్పన | కీర్తన - శ్రీకర్ సాయి
శరత్ - క్రాంతి | ఈష సాయి - ఆషి సాయి
కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మరియు నాగభైరవ సాహిత్యపీఠం, ఒంగోలు.

రైతుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

● 'రైతన్నా మీ కోసం' సభలో ఎమ్మెల్యే కొండయ్య ● చినగజాం సభలో పాల్గొన్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య

పాపాయిపాలెం (చీరాల), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండలం పాపాయిపాలెంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య, యువనాయకులు గౌరీఅమర్నాధ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతలకు అండగా ప్రజా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. పంటల బీమా, పెట్టుబడి సాయం, నష్టపరిహారాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. అయితే సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల గురించి అధికారుల నుంచి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సాంబశివరావు, ఏవో సరిత, ఏఎంసీ ఛైర్మన్ జనార్ధనరావు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


ఉప్పుటూరులో రైతులతో మాట్లాడుతున్న జేసీ భావన

పర్చూరు : లాభసాటి వ్యవసాయమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ భావన అన్నారు. మండలంలోని ఉప్పుటూరు గ్రామంలో రైతులు, అధికారులతో కలసి నిర్వహించిన 'రైతన్న మీ కోసం' వర్క్ షాపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకోసం పాల్గొన్న కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాన్ని ఆమె రైతులు, అధికారులతో కలసి వీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నాణ్యమైన దిగుబడులను పొందాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడులను సాధించ వచ్చన్నారు. ఆదిశగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్నారు. తద్వారా ఆశాజనకమైన దిగుబడులతో పాటు, భూమికూడా సారవంతం అవుతుందన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి వర్క్‌షాపును ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఏడీఏ జీ.ప్రవీణ, శాస్త్రవేత్త మురళీనాయక్, పశు సంవర్ధనశాఖ ఏడీ మాధవి, అరుణ, తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, దేవాదాయశాఖ అధికారి దామా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన దిగుబడులను పెంచుకోవాలి

మార్టూరు: ప్రకృతి వ్యవసాయంద్వారా రైతులు ఖర్చును తగ్గించుకొని, నాణ్యమైన దిగుబడులను పెంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ విజయలక్ష్మి అన్నారు. బుధవారం యద్దనపూడి మండలంలోని పూనూరులోని రైతుసేవాకేంద్రంలో 'రైతన్నా మీ కోసం' కార్యక్రమంలో విజయలక్ష్మి పాల్గొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఏవో కుమారి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో కృష్ణ, పశువైద్యాధికారి శారద, పీఏసీఎస్ అధ్యక్షులు వీ.వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు ప్రభాకరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చినగంజాం : వైసీపీ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని విస్మరించిందని, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని చినగంజాం రైతుసేవా కేంద్రంలో బుధవారం నిర్వహించిన 'రైతన్న మీ కోసం' వర్క్ షాప్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏవో ఆర్.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. 'రైతు బలమే- రాష్ట్ర బలం' అన్న నినాదంతో ప్రభుత్వం ముందుకు పోతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ మూతపడినట్లు తెలిపారు. కాలువలో తూటికాడ, గుర్రపు డెక్కలతో నిండి చివరి ఆయకట్టు భూములకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. అయితే నేడు పరిస్థితి మారిందన్నారు. మొంథా తుఫాన్ కారణంగా కొమ్మమూరు కాలువకు వంద చోట్ల గండ్లు పడితే వాటిని ఐదు రోజులలో పూడ్చి రైతులకు నీరు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్‌లకు మరమ్మతులు చేయించి, వాటికి వంద కోట్ల రూపాయిల నిధులను కేటాయించి ఐదు సంవత్సరాలు వరకు మరమ్మతులు చేయించే బాధ్యతను ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపారు. రూ.45 కోట్లతో లింక్ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ ఛైర్మన్ పెద్దపూడి విజయ్‌కుమార్, పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకటరావు, నియోజకవర్గ ప్రత్యేకాధికారి లవన్న, డీఎల్‌డీవో పద్మావతి, తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎంపీడీవో కె.ధనలక్ష్మి, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

అద్దంకిలో మినీ బైపాస్ ఏర్పాటుకు సర్వే ప్రారంభం


సర్వే చేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

అద్దంకి, డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): అద్దంకిలో ఎన్‌ఎస్‌పీ కాలువ కట్టను మినీ బైపాస్ నిర్మాణానికి సర్వే చేపట్టారు. మొదటి దశలో రేణింగవరం రోడ్డు నుంచి నామ్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్నారు. అద్దంకి మేజర్ కాలువ సుమారు 70 అడుగుల వెడల్పు ఉండడంతో ఆ వెడల్పుతో సర్వే చేస్తున్నారు. మధ్యలో ఎన్‌ఎస్‌పీ కాలువ ను ఉంచి రెండువైపులా కట్టలను సీసీ రోడ్లుగా మార్చేందుకు రూ.17 కోట్ల నిధులు అవసరమైన అంచనాలు రూపొందించారు. ప్రభుత్వానికి నివేదికలు పంపిచడంతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో నిధులు మంజూరు అయ్యాయి. త్వరలో టెండర్ల ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో కాలువ కట్టలను ఆక్రమించి నిర్మాణాలు చేసుకొని నివాసం ఉంటు న్న కుటుంబాలకు పునరావాసం కల్పిం చనున్నారు. ఈ క్రమంలో శింగరకొండ పాలెం సమీపంలో అద్దంకి కొండ వద్ద ఇళ్ళ స్థలాలు పంపిణీ కూడా పూర్తయ్యింది. సర్వేచేసి హద్దులు నిర్ణయిస్తున్నారు. రేణింగవరం రోడ్డు వద్ద ప్రారంభమైన సర్వే పనులు ఎస్‌బీఐ కాలనీ వరకు వచ్చింది. మరో రెండు, మూడు రోజులలో సర్వే మొత్తం పూర్తయ్యే అవకాశం ఉంది. టౌన్‌ప్లానింగ్ అధికారి లక్ష్మి,మున్సిపల్ సర్వేయర్ శ్రీనివాసరావు, సిబ్బంది సర్వే పనులను చేస్తున్నారు. 70 అడుగుల వెడల్పుతో హద్దులు మార్కింగ్ వేస్తుండటంతో ఆ పరిధిలో ఉన్న నిర్మాణాలను తొలగించుకునేందుకు సిద్ధం అవుతున్నారు.

సెల్‌ఫోన్లు చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

మార్టూరు, డిసెంబరు3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో హీరోషోరూం సమీపంలోని టీ షాపు వద్ద సెల్‌ఫోన్లు చోరీ చేసిన ఉప్పతళ్ల అశోక్‌కుమార్ అనేవ్యక్తిని మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆయన వద్ద 3 సెల్‌ఫోన్లును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎం శేషగిరిరావు బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం మంగళవారం వేకువజామున రాజుపాలెం కూడలి సమీపంలో తుర్పువైపున రెస్ట్‌ఏరియావద్ద రోడ్డుపనులు చేస్తున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన కార్మికులు సెల్‌ఫోన్‌ను చార్జింగ్ పెట్టినిద్రిస్తున్నారు. వారి వద్ద నుంచి అశోక్ కుమార్‌తోపాటు మరో ఇద్దరు వ్యక్తులు 3 సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. అశోక్‌కుమార్ ఎన్‌టీఆర్ జిల్లాకు చెందిన జగ్గయ్యపేటకు చెందినవాడు. దాంతో సైట్ ఇంజనీర్ బొంతు సుబ్బారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారని, అశోక్ కుమార్‌ను అద్దంకి కోర్టులో హాజరుపరచినట్లు సీఐ తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాల చోరీపై కేసు నమోదు

చీరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో పార్కింగ్ చేసిన రెండు వాహనాల చోరీలపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఒక ద్విచక్ర వాహనం గత నెల 24వ తేదీన, మరొకటి మంగళవారం అపహరణకు గురయ్యాయి. ఈక్రమంలో బాధితుల ఫిర్యాదు మేరకు రెండు ఘటనలపై కేసు నమోదు చేసి, సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడిని గుర్తించే పనిలో పోలీసులున్నారు.

చినగంజాంలో గంజాయి పట్టివేత

చినగంజాం, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చినగంజాం గ్రామానికి సమీపంలోని 216వ నెంబరు జాతీయ రహదారి టీ.జంక్షన్‌లో నిషేధిత మాదక ద్రవ్యమైన గంజాయి కలిగి ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్.ఐ శీలం రమేష్ బుధవారం తెలిపారు. అందిన సమాచారం మేరకు 216వ నెంబరు జాతీయ రహదారి టీ.జంక్షన్ వద్ద నిషేధిత మాదకద్రవ్యమైన గంజాయి కలిగి ఉన్న చిలకలూరిపేటలోని బొప్పూడి గ్రామానికి చెందిన మల్లా వెంకటేశ్వర్లు, మున్నంవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజమాతకాలనీకి చెందిన మావిళ్ల రాజ్‌కుమార్‌లను అదుపులోనికి తీసుకొని, వారి ఆధీనంలో ఉన్న 93.94గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు తెలిపారు. వారికి కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్.ఐ తెలిపారు.

రేషన్ దుకాణాలపై అధికారుల దాడులు

● వేటపాలెంలో ఓ దుకాణంపై కేసు నమోదు


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

వేటపాలెం(చీరాల), డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో సివిల్ సప్లయిస్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. డీటీ ఓంకార్ నిర్వహించిన ఈ దాడుల్లో వేటపాలెంలో షాపు నెంబర్ 40లో 4 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. డీలర్ కృష్ణపై 6ఏ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే చీరాల మండలం గ్రామీణ పరిధిలో మరో షాపుపై దాడులు నిర్వహించేందుకు యత్నించగా డీలర్ అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగారు. పేద ప్రజలకు పారదర్శకంగా పీడీఎస్ రైస్ పంపిణీ చేయాలని ఓంకార్ సూచించారు.

టీడీపీని మరింత బలోపేతం చేయండి

● పట్టణ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సూచన

చీరాల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ పట్టణ కమిటీలు పూర్తిచేశామని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య సూచించారు. బుధవారం రాత్రి నియోజకవర్గ టీడీపీ క్యాంపు కార్యాలయంలో పట్టణ విస్తృతస్థాయి సమావేశం యువనాయకులు గౌరీ అమర్నాధ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలోని కొన్ని ఇబ్బందుల గురించి చర్చించారు. అయితే ప్రస్తుతం అన్నింటినీ అధిగమించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన, చిరు వ్యాపారులకు సైతం అందిస్తున్న సంక్షేమాలను వివరించారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా చూడాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, పట్టణ అధ్యక్షులు సురేష్, మహిళ అధ్యక్షురాలు నాగేంద్రమణి, తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

సీపీఎం కేంద్రకమిటీ సభ్యురాలు రమాదేవి


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

పంగులూరు, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం చేస్తున్న ప్రతి కౌలురైతుకు తగిన గర్తింపు కార్డుతో పాటు పంటరుణాలు ఇవ్వాలని సీపీఎం కేంద్రకమిటీ సభ్యురాలు ధూళిపాళ్ల రమాదేవి కోరారు. మండల కేంద్రమైన పంగులూరులో సీపీఎం మండల కమిటి సమావేశం బుధవారం ఎన్.ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ.., భూమి కౌలుకు తీసుకుని ఆరుగాలం కష్టపడి పంట పండిస్తున్న కౌలురైతుకు ఎలాంటి ప్రభుత్వ ప్రయోజనాలు అందడం లేదన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఈక్రాప్, పంట రుణ సౌకర్యం కల్పించకుండా భూయజమానులకు ఆ ప్రయోజనాలు అందించడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకుని కౌలు రైతులకు ఉపయోగపడేలా చట్టాలు చేసి కౌలురైతులను ఆదుకోవాలన్నారు. .నెల్లూరులో సీపీఎం నేత పెంచలయ్యను గంజాయి మూకలు హత్యచేయడం దారుణమన్నారు. హత్యకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి తలపనేని రామారావు, రాయిణి వినోద్‌బాబు, గుడిపాటి మల్లారెడ్డి, సుబ్బరాజు, కృష్ణకుమారి, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ ప్యానళ్ల ఏర్పాటు

మంత్రి గొట్టిపాటి రవికుమార్


రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి రవికుమార్

మేదరమెట్ల, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు గృహాల మీద నిర్మించుకోవడానికి సోలార్ ప్యానళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. రాష్ట్రంలో సాంప్రదాయ విద్యుత్ వినియోగాన్ని పెంచడం, సాధారణ విద్యుత్ వినియోగాని తగ్గించడంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలపై కూడా సోలార్ ప్యానళ్లను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. బుధవారం మండలంలో తిమ్మనపాలెం, యర్రబాలెం మధ్య రూ.1.20 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. గ్రామంలోని పోలేరమ్మ దేవాలయం ప్రహరిగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అద్దంకి, కొరిశపాడు మండలాలలోని పునరావాస కాలనీల సమస్యలపై అధికారులు, గ్రామస్థులతో సమీక్షించారు.

రూ.40 కోట్లతో రహదారులు

నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ శాఖలో రూ.24 కోట్ల రూపాయలతో 13 రోడ్ల నిర్మాణం చేపట్టామని, అందులో ఇప్పటికే 7 రోడ్లను ప్రారంభించుకున్నామన్నారు. 11 రోడ్ల నిర్మాణానికి రూ.16 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందన్నారు. డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్ వద్ద మరో 11 రోడ్ల నిర్మాణానికి రూ.23.5 కోట్లు మంజూరుకు సిద్ధంగా ఉందన్నారు. ఆర్‌అండ్‌బీ శాఖలో నియోజకవర్గంలో రోడ్డులు గుంతలు పూడ్చడానికి రూ.10 కోట్లు, సాగర్ కాలువపై వంతెన నిర్మాణానికి 2 కోట్లతో పాటు మొత్తం రూ.35 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 29 కమ్యూనిటి హాల్ మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో కొత్తగా 7 సబ్ స్టేషన్‌ల నిర్మాణాలు చేపట్టామని, ఇందుకోసం రూ.55 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎంపీపీ సాధినేని ప్రసన్న కుమారి, ఆర్‌డీవో చంద్రశేఖర్‌నాయుడు, గుండ్లకమ్మ ప్రాజెక్టు ఎస్‌డీసీ శివజ్యోతి , విద్యుత్‌శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ బాలశంకరరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఈ అశోక్, గుండ్లకమ్మ ప్రాజెక్టు ఈఈ శ్రీహరి, కొరిశపాడు, బల్లికురవ తహసీల్దార్‌లు జీవీ సుబ్బారెడ్డి, రవీనాయక్ యర్రబాలెం గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు


మహిళకు మెడ పట్టీని అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

చినగంజాం, డిసెంబరు 3(ఆంధ్రజ్యోతి) :

మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు కూడా తమ స్వయం సంఘాలను బలోపేతం చేసుకొని ఆర్థిక విప్లవం దిశగా ముందుకు సాగు తున్న తీరు అభినందనీయమని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పూలవారిపాలెం గ్రామంలోని వెంకటేశ్వర కల్యాణమండపంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం గద్దె పెదసుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు సమాజంలో అత్యంత పట్టుదలతో జీవితం గెలిచే యోధులని, వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం పోషించే పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఉపాధి, విద్య, ఆరోగ్యం, పింఛన్ల పెంపు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దివ్యాంగులకు రూ.6 వేలకు పింఛన్ పెంచినట్లు తెలిపారు. మండల పరిధిలోని 350 మందికి చేతి కర్రలు, నడుం బెల్ట్‌లు, వీల్ ఛైర్లు, మెడ, మోకాలు బెల్టులు, రైల్వే పాసులు, స్వయం ఉపాధి కోసం 10 మంది లబ్దిదారులకు రూ.20లక్షల రూపాయిల రుణాలను డీఆర్‌డీఏ పీడీ లవన్న, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్‌కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. గొనసపూడి గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త విక్రం నారాయణరావు తండ్రి వెంకటరావు దివ్యాంగ మండల సమాఖ్య నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.75,555ల నగదును ఎమ్మెల్యే చేతుల మీదగా దివ్యాంగ మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్పు విశాంత్రమ్మకు అందజేశారు. . కార్యక్రమంలో పర్చూరు ఏఎంసీ ఛైర్మన్ గుంజి వెంకటరావు, తహసీల్దార్ ప్రభాకరరావు, ఎంపీడీవో ధనలక్ష్మి, సంతరావూరు పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ యార్లగడ్డ లక్ష్మి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వేటపాలెం(చీరాల) : నియోజకవర్గంలో బుధవారం పలు పాఠశాలల్లో విభిన్న ప్రతాభావంతుల దినోత్సవాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. చీరాల మండలం ఈపూరుపాలెం భావనాఋషిపేట ఎంపీపీ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో 2 సుధారాణి హాజరై చిన్నారులతో మాట్లాడారు. వేటపాలెం భవిత కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఎంఈవోలు జేవీవీ సుబ్బయ్య, పురుషోత్తం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభాదేవీ, ధనలక్ష్మీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి సహకరించాలి

అద్దంకి: ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఎంఈవో-2 కేవీ. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం హెచ్‌ఎం గర్నెపూడి శ్యామ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.

శారీరక వైపల్యం ప్రతిభకు అడ్డం కాదు

మేదరమెట్ల : శారీరక వైపల్యం ప్రతిభకు అడ్డంకి కాదని మేదరమెట్ల హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి. అంజనిదేవి అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో దివ్యాంగ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో దివ్యాంగ ఉపాధ్యాయులు ఆత్మకూరి శ్రీనివాసచారి, గొల్లపూడి రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వేటపాలెం(చీరాల) : సమస్యలతో స్టేషన్‌ను ఆశ్రయించే దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు వేటపాలెం ఎస్సై జనార్ధన్ పేర్కొన్నారు. బుధవారం స్టేషన్‌లో దివ్యాంగులకు ప్రయోజనకరంగా ఉండే విధంగా ఏర్పాటు చేసిన ర్యాంపును వారితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సాలేహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పట్ల వివక్ష తగదు

పర్చూరు : దివ్యాంగుల పట్ల వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని న్యాయ వాదులు తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సం సందర్భంగా బుధవారం మండల న్యాయ సేవాధికా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక భవితకేంద్రంలోని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

అద్దంకి : అద్దంకి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బంగ్లారోడ్డులోని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ నియోజవకర్గంలో 130 మందికి మోటర్ వెహికిల్స్ ఇ వ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.